మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 27 జనవరి 2025 పేజీలు 8

- సంక్షేమ పథకాలకు చంద్రవంచ నుండి శ్రీకారం
- కోస్గి గడ్డపై రాష్ట్ర పథకాలను ప్రకటించిన ముఖ్యమంత్రి
- 80 పుస్తకాలు చదివిన మేధావి కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదు
- కేసీఆర్ కుటుంబంలో ఐదు పదవులు ఇచ్చుకున్నావు
- ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తుంటే కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు
- కొడంగల్ ప్రాంతం ఆదరణతోనే ముఖ్యమంత్రిని అయ్యాను

# పేదలకు సంక్షేమ ఫలాలు అందించేది కాంగ్రెస్సే



**కోస్గి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా నాలుగు పథకాలకు చంద్రవంచ నుండే శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగు గ్యారెంటీ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల పక్షపాతిగా ఉంటూ ఇచ్చిన హామీలను సమర్ధవంతంగా అమలు చేస్తుందని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ స్ఫూర్తితోనే రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా ఆగస్టులో రెండు లక్షల రైతు రుణమాఫీ చేసామని అన్నారు. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న నిరుద్యోగ సమస్యను రూపుమాపి 55136 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు





కల్పించినట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వడమే కాకుండా ప్రతి మహిళకు 500లకే సిలిండర్, ఉచిత బస్ ప్రయాణంను అందిస్తున్నామని అన్నారు. నేడు ఆదివారం ఉన్నందున రాత్రి 12 గంటలకు రైతుల ఖాతాల్లో రైతు భరోసా, ఆత్మీయ భరోసా డబ్బులు జమ చేయడం జరుగుతుందని చంద్రవంచ వేదికగా ఇంత పెద్ద

మిగతా 2లో



# పారదర్శకంగా ప్రజాపాలన

- గ్రామసభలలో సమస్యల పరిష్కారం
- జిల్లాలో రూ॥ 679 కోట్ల పంట రుణమాఫీ
- రూ॥ 21 కోట్ల రైతుభీమ సాయం
- జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** పారదర్శకంగా ప్రజాపాలన కొనసాగుతొంది గ్రామసభలలో ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తున్నాం. రైతుసేవలో ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయి అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ జాతీయ జెండా ఎగురవేశారు అనంతరం జరిగి కార్యక్రమంలో ఆమే ప్రధాన ప్రసంగం చేశారు. వివిధ శాఖల ప్రగతిని వివరించారు. వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ద్వారా జిల్లాలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోం ది.

మిగతా 2లో



# అన్ని రంగాల్లో అభివృద్ధి

- జాతీయ పతాకాన్ని ఎగరవేసిన కలెక్టర్ భధావత్ సంతోష్
- పాల్గొన్న ఎస్పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ,ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉందని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ భదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లాకలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం గత సంవత్సర కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేశారు. రైతు భరోసా పథకం క్రింద జిల్లాలో 3 లక్షల 22 వేల మంది రైతులకు 7 లక్షల 39 వేల ఎకరాలకు గాను ఎకరాకు 6వేలచొప్పున 444కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో ఈ రోజు (జనవరి 26) నుండి జమ చేయబడుతుందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకము ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో 2023-24 సంవత్సరములో 20 రోజుల కంటే ఎక్కువ పని దినాలు కలిగి వుండి భూమి లేని

మిగతా 2లో

## అర్హులైన వారందరికీ
# సంక్షేమ పథకాల లబ్ధి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై ఉపన్యసించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధురాలు సీతమ్మను శాలువాతో సత్కరించారు. వేదిక పై జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, స్థానిక శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. వివిధ పాఠశాలల విద్యార్థుల దేశభక్తి నృత్య సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్సును కలెక్టర్ తిలకించారు.

మిగతా 2లో

# ప్రజాసంక్షేమమే ధ్యేయం

- జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం అట్టహాసంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 26 జనవరి 2025 నుంచి "రైతు భరోసా" పథకాన్ని అమలు చేయనుంది. ఈ పథకం కింద పంట పెట్టుబడి సహాయం సంవత్సరానికి ఎకరాకు ?12,000 పెంచడం జరింగింద న్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 10,393 మంది భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలు "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకానికి ఎంపిక చేయబడిందన్నారు. 2024-25 వానాకాలం సీజన్‌లో 71 కొనుగోలు కేంద్రాల ద్వారా 8,822 మంది రైతుల నుంచి 65,177 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి, 7,913 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 138కోట్ల 92లక్షల 40వేల రూపాయలను వారి జమ చేశామని,. క్వింటాల్‌కు ?500 అదనపు బోనస్ కింద 6కోట్ల 11లక్షల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం 13,069 కుటుంబాలను సర్వే చేయగా, పేదవర్గాల సొంతింటికల నెరవేర్చేందుకు

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
సోమవారం
27 జనవరి 2025

## అన్ని రంగాల్లో అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)






కుటుంబానికి "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకము" ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయలను అందించడానికి లబ్దిదారులను గుర్తించడము జరుగుతుందన్నారు. కులగణనలో వచ్చిన 16 వేల 6 దరఖాస్తులను పరిశీలించి గ్రామ సభలో ఆమోదించుకొని కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు 26 వేల 814 కుటుంబ సభ్యులను పాత కార్డులలో అదనంగా చేర్చడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటికే దాదాపు 4 కోట్ల 26 లక్షల మంది మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణ వినియోగించుకున్నట్లు వెల్లడించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే పథకం ద్వారా 1 లక్ష 16 వేల వినియోగదారులు లబ్ది పొందుతున్నారన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా జిల్లాలో 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే1 లక్ష 5 వేల 391 గృహ వినియోగదారులందరికి జీరో బిల్లులు జారి చేసి నట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా జిల్లాలో డిసెంబర్ 9, 2023 తేది నుంచి ఇప్పటి వరకు 18 వేల 234 మంది ఆరోగ్య శ్రీ క్రింద వైద్య సేవలను అందుకున్నారు. దాదాపు 41 కోట్ల 20 లక్షల రూపాయల మేరకు ప్రభుత్వం వైద్య సేవలకు ఖర్చు చేసిందన్నారు. రైతు రుణ మాఫీ క్రింద రెండు లక్షలలోపు రుణాలు ఉన్న 1 లక్ష 9 వేల 206 మంది రైతులకు 920 కోట్ల 63 లక్షల రూపాయలను రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.

## ప్రజాసంక్షేమమే ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)



"ఇందిరమ్మ ఇండ్లు" కార్యక్రమం ప్రారంభించాం. భద్రాద్రిలో శ్రీరాముని సన్నిధిలో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 1,44,749 ఇళ్ల కోసం సర్వే పూర్తయిందని అన్నారు. అల్పాదాయ వర్గాల కోసం 2024 మార్చిలో ప్రారంభించిన గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ ఉచితంగా అందిస్తూ, జోగులాంబ గద్వాల జిల్లాలో 6,17,059 కుటుంబాలకు 15కోట్ల 96 లక్షల 81వేల రూపాయలు సబ్సిడీ అందజేసామన్నారు. మహాలక్ష్మీ పథకం" కింద ?500కే వంట గ్యాస్ అందించేందుకు 2024 ఫిబ్రవరి 27న ప్రారంభించి, జిల్లాలో 94,536 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం 5కోట్ల 69లక్షల 97వేల రూపాయలు సబ్సిడీ అందజేయడం జరిగింది. 2024 నవంబర్ 1 నుంచి మెస్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, కాస్మోటిక్ ఛార్జీలను అందిస్తోందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా, రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాసంక్షేమం ప్రతిపాదితంగా కొనసాగుతోందని అన్నారు. ప్రజల ఆలోచనలు, సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని, యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పన, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ఆహుతులను అలరింపజేశారు. ఎద నిండా దేశభక్తి భావాన్ని నింపుకొని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 25.45 కోట్ల రూపాయల బ్యాంకు రుణాల చెక్కును అందజేశారు. తదనంతరం డీఆర్డీఏ, వ్యవసాయం, ఆరోగ్యం, ఐసిడీఎస్, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్, విద్యా తదితర వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఐడీఓసీలో పథకావిష్కరణ గావించిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమర యోధులకు ఘనంగా నివాళు అర్పించారు. తర్వాత,విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ నర్సింగరావు( ఎల్ బి) పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాసరావు, వీరభద్రప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సంక్షేమ ఫలాలు అందించేది కాంగ్రెస్సే

(మొదటిపేజీ తరువాయి)





కార్యక్రమాన్ని జరుపు కోవడం సంతోషంగా ఉందన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇల్లు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇంటి పథకాన్ని ప్రారంభించి వాటి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇవ్వాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. కొడంగల్ గతంలో ఎమ్మెల్యేగా ఉన్న గురునాథ్ రెడ్డి, నేను ఎమ్మెల్యేలుగా ఉన్న సమయంలోనే అత్యధిక ఇండ్లు కొడంగల్ కు తీసుకువచ్చామని గుర్తు చేశారు. రాబోవు రెండేళ్లలో కొడంగల్ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. గడచిన పదేళ్లలో టిఆర్ఎస్ టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని 80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ గాని అమెరికాలో చదివిన డ్రామారావు గాని రేషన్ కార్డులు ఇవ్వాలన్న జ్ఞానం లేదని అన్నారు. గ్రామసభల ద్వారా ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు గ్రామాలకు వెళ్తున్న అధికారులను బిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం పట్ల బి ఆర్ఎస్ నైతికతకు అద్దం పడుతుందని అన్నారు. పదేళ్ల బి ఆర్ఎస్ పరిపాలనలో నారాయణపేట- కొడంగల్ అదేవిధంగా పాలమూరు ఎత్తిపోతల పథకాలు ఎందుకు పూర్తి చేయలేదని కెసిఆర్ ను ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకునిగా ఉన్న కేసీఆర్ 13 నెలలుగా అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో వివరించాలని అన్నారు. దోచుకుని దాచుకునే సంస్కృతి కెసిఆర్ కుటుంబాన్నిదని, నా కుటుంబ సభ్యులకు ఎవరికి కూడా ఎలాంటి పదవులు ఇవ్వలేదని ప్రజలకు సేవ చేయడం కోసమే నా సోదరులు పనిచేస్తున్నారని అన్నారు. సొంత డబ్బుతో కోస్గి బస్ డిపో కొరకు నాలుగు ఎకరాల స్థలాన్ని అదేవిధంగా వివిధ ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణాలకు స్థలాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇంతకుముందు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి ప్రజల నుండి డబ్బులు వసూలు చేసేవారని, నేను ఎప్పుడైనా దగ్గరైన ఒక రూపాయి అయినా తీసుకున్నట్లు నిరూపించగలర అని సవాల్ చేశారు. ప్రజలు నాపై బాధ్యత ఉంచారని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సంక్షేమ బాధ్యతలను నిర్వహించే శక్తిని ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈసందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,నారాయణపేట కలెక్టర్ సిక్త పట్నాయక్, అదనపు కలెక్టర్ గారిమా నరుల,కడా అధికారి వెంకట్ రెడ్డి,నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,రాష్ట్రపోలీస్ హౌసింగ్ చైర్మన్ గురునాథ్ రెడ్డి,డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఏనుముల తిరుపతి రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్,మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, శ్రీరాంరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి తదితరులు వున్నారు.

## సంక్షేమ పథకాల లబ్ధి

(మొదటిపేజీ తరువాయి)








ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు సిబ్బందికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు, శాసనసభ్యులు ద్వారా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. రైతు భరోసా పథకం క్రింద ప్రతి రైతుకు సంవత్సరానికి ఒక ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తుందని, వనపర్తి జిల్లాలోని 15 మండలాలలో వ్యవసాయ యోగ్యం లేని భూములను గుర్తించడానికి గత 10 రోజుల నుండి ప్రతి గ్రామములో సర్వే నిర్వహించి 4345 ఎకరాల వ్యవసాయ యోగ్యం లేని భూములను గుర్తించడం ద్వారా ప్రభుత్వానికి సంవత్సరానికి 5 కోట్ల 21 లక్షల రూపాయలు ఆర్థికభారం తగ్గించడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి ఈ జాబితాను గ్రామ సభలో పెట్టడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుందని, అర్హులైన నిరుపేదలకు స్వంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయలు మరియు %ాజ, ా% లకు 6 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 42 వేల ఇండ్లు సర్వే చేయడం జరిగిందని తెలిపారు. భూమి లేని వ్యవసాయ కుటుంబానికి "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకము" ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయలు అంధించడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాలో "చేయూత" పథకం ద్వారా వృద్దులు, వితంతువులు, చేనేత, గీత, బీడీ, కార్మికులకు, బోదకాలు, డయాలసిస్, ఒంటరి మహిళలకు, నెలకు 2,016 రూపాయలు మరియు వికలాంగులకు 4,016 రూపాయల చొప్పున పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాలో మహిళా ఉద్యోగినిల వసతి గృహం నూతన భవనము ప్రారంభించడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో 1లక్ష 57వేల రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణి చేయడం జరుచున్నదని, త్వరలో నూతన రేషన్ కార్డులు జారి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి వర్యులకు, గౌరవ పార్లమెంట్ సభ్యులకు, గౌరవ శాసన మండలి సభ్యులకు, గౌరవ శాసన సభ్యులకు, ఇతర ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, అదనపు కలెక్టర్లు వివిధ శాఖల జిల్లా అధికారులకు, శాంతిభద్రతల నిర్వహణలో నిరంతరం కృషిచేస్తున్న జిల్లా యస్.పి, మరియు పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి, నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలబాలికలకు నా ఆశీస్సులు అందిస్తున్నానని కలెక్టర్ ప్రసంగం ద్వారా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ప్రజాపాలన

(మొదటిపేజీ తరువాయి)

ఈసారి 2024-25 యాసంగిలో ఇప్పటివరకు 75,655 ఎకరాలు వివిధ పంటల క్రింద సాగు అయింది. ఇంకా ఈ విస్తీర్ణం పెరిగే అవకాశం ఉన్నది. జిల్లాలో పంటల ఋణమాఫీకి సంబంధించి అర్హులైన 85,717 రైతులకు, 679 కోట్ల రూపాయలు పంటల ఋణమాఫీ చేయడం జరిగినది. రైతు బీమా క్రింద ప్రమాదవశాత్తు చనిపోయిన 436 మంది రైతుల నామినీ ఖాతాలలో 21 కోట్ల 80 లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది. ఆయిల్ పామ్ తోటల విస్తరణ పథక%శీ% ద్వారా 765.35 ఎకరాలకు 213 మంది రైతులకు పరిపాలన మంజూరీ ఇచ్చాం. ఆయిల్ పామ్ తోటలలో డ్రిప్పు కోసం 438.85 ఎకరాలకు 125 మంది రైతులకు రూ.80 లక్షల 97 వేల రాయితీ మంజూరు చేశాం. పండ్ల తోటలు, కూరగాయల సాగు కోసం 1170.63 ఎకరాలకు 404 మంది రైతులకు రూ.429 లక్షల 75 వేల రాయితీ మంజూరు చేశాం. సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకం ద్వారా కొత్త ఉద్యాన పంటల విస్తరణ, పంటల నిర్వహణ ఖర్చు, హైబ్రిడ్ కూరగాయల నారు, ప్లాస్టిక్ మల్చింగ్, ఫార్మ్ పాండ్స్ కోసం 74.13 హెక్టార్లకు 65 మంది రైతులకు పరిపాలన మంజూరు ఇచ్చాం. మన జిల్లాలో బాలానగర్ మండలం పెద్దాయిపల్లి గ్రామంలో, దేవరకద్ర మండలం దమగ్నాపూర్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు అయ్యాయి. రూ.50 కోట్ల రూపాయలతో మహబూబ్‌నగర్ జిల్లాలో సింగిల్ లేన్ నుంచి డబుల్ లేన్ రోడ్లు మంజూరు అయ్యాయి. పెళ్ళి సమయంలో పేదలకు సాయం చేసేందుకు కళ్యాణ లక్ష్మి కింద 31,546 మందికి 286 కోట్ల రూపాయలు, షాదీముబారక్ కింద 7,186 మందికి 62 కోట్ల 32 లక్షల రూపాయలు ఆర్థిక సహాయ%శీ% అందించాం. జిల్లాల్లో ప్రజలకు వైద్య సదుపాయాలు అందించేందుకు 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఐదు అర్బన్ హెల్త్ సెంటర్స్, ఒక సివిల్ హాస్పిటల్, మరియు 129 ఉపఆరోగ్య కేంద్రాలు పనిచేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు రూపాయలు 5 లక్షల పరిమితి నుంచి 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు నుంచి నాలుగు ప్రభుత్వ పథకాలు - ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయడం మొదలు పెడుతోంది. ఈ పథకాల అమలుకు సంబంధించి ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించాం. రైతు భరోసా పథకం క్రింద వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి ప్రతి ఏటా రూ.12,000/- చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద 2023-24 ఏడాదిలో కనీసం 20 రోజులైనా ఉపాధి హామీ పనులు చేసిన భూమిలేని నిరుపేద కూలీలను ఎంపిక చేసి ప్రతి ఏటా రూ.12,000/- చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. నిరుపేదలు ప్రతి ఒక్కరికీ సొంత ఇంటికల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తోంది. ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుంది. అర్హులైన కుటుంబాలన్నిటికీ రేషన్ కార్డులు అందించడం జరుగుతుంది.

## ఎన్.బి నాయుడుని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం



మక్తల్ మేజర్ న్యూస్ పట్టణ కేంద్రంలోని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో మక్తల్ నియోజకవర్గ కేటీఆర్ యువసేన సోషల్ మీడియా ఇన్చార్జి గా నియమితులైన యన్.బి నాయుడుని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస గుప్తా, మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు,నరసింహ గౌడ్,రాజేష్ గౌడ్,బి ఆర్.యస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు,విష్ణువర్ధన్ రెడ్డి,అన్వర్,జుట్ల.సాగర్ మన్యం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: ఎయిడెడ్ వైదిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే డబుల్ డెస్క్ బెంచిలకొరకు ఆపాఠశాల 2008-2009 సంవత్సర 10వ తరగతి పూర్వ విద్యార్థులు నరేష్ గౌడ్ భీమరాజ్ నిఖిల్ పొలప్ప తమ వంతు సహాయంగా 14000 రూపాయల చెక్కును ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ రెడ్డికి అందించారు అనంతరం విద్యార్థులు మాట్లాడుతు పాఠశాల అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకారం అందించాలని కోరారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉదయకుమారి అర్చన తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అర్హులు అందరికీ చేకూర్చాలి ఎస్ సురమోహన్ రెడ్డి



మరికల్ మేజర్ న్యూస్: మరికల్ మండలం పల్లెగడ్డ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా ఇందిర ఇండ్లు రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా పథకాలు లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ పథకాలను ప్రారంభించడం లబ్ధిదారులందరికీ ప్రతి ఒక్కరికి చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న మండల గిర్దవర్ ఎ.శశికిరణ్



చిన్నచింతకుంట మేజర్ న్యూస్ 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని ఆదివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో చిన్నచింతకుంట మండల గిర్దవర్ ఎ ,శశి కిరణ్ ప్రభుత్వ ఆదేశాల మేర కు పనిచేస్తూ తమ విధులను సక్రమంగా నిర్వహించినందుకు గాను ఉత్తమ అవార్డు ను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి జిల్లా ఎస్పీ. జానకి చేతుల మీదుగ ఉత్తమ అవార్డు ను చిన్న చింతకుంట మండల గిర్దవర్ శశికిరణ్ అందుకున్నా రు విలేకరులతో మాట్లాడుతూ విధి నిర్వహణలో చేసినసేవలను గుర్తించి ఉత్తమ అవార్డు ను అందజేసినందుకుగాను . జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న మండల గిర్దవర్ శశికిరణ్ ను తహసిల్దార్ కే ఎల్లన్న డిప్యూటీ, తహసిల్దార్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్, క్రాంతి గౌడ్ తహసిల్దార్ కార్యాలయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటా..

## - మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్





కల్వకుర్తి మేజర్ న్యూస్ : బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్లికట్ట తోటపల్లి గ్రామాల్లో ఉప్పల వెంకటేష్ పర్యటించారు, ఇటీవల తోటపల్లి గ్రామానికి చెందిన మూడు కుటుంబాలకు చెందిన ముగ్గురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు, విషయం తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ బాధిత నివాసాలకు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు, పిల్లల చదువులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి బాధ్యతలు తీసుకొని చదివిస్తానని హామీ ఇచ్చారు, అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు,అదేవిధంగా ఎల్లికట్ట గ్రామంలోని చెన్న కేశవ స్వామి దేవాలయం, హనుమాన్ దేవాలయ అభివృద్ధికి ఉప్పల ట్రస్ట్ ద్వారా విరాళం అందిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సూర్య ప్రకాష్ రావు, రవీందర్ రెడ్డి, దారమోని గణేష్, నరేష్ గౌడ్, రాజు, వట్టెపు కిషోర్, భీమయ్య, రామకృష్ణ, గ్రామస్తులు తదితలు ఉన్నారు.

## ఆలయాలలో పూజలు చేసిన సినీ హీరోలు



అలంపూర్ మేజర్ న్యూస్ :అనుపమ కోడూరి, శరత్ చంద్రా రెడ్డి - నిర్మించిన పోతుగడ్డ చిత్ర యూనిట్ బృందం ఆదివారం జోగులాంబ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. రక్ష వీరం దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో అల్లంపూర్ చౌరస్తాకు చెందిన అలంపురంరవి ఎస్.ఐ.గా ముఖ్య పాత్రలో పోషించారు. ఒక వైపున ప్రేమ యుద్ధం .. మరో వైపు రాజకీయ యుద్ధం అంటూ ట్రైలర్ తోనే ఆసక్తిని రేకెత్తించారు. ఈ మధ్య కాలంలో గ్రామీణ నేపథ్యంతో సాగే ఈ కథ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని దర్శకుడు రక్ష వీరం తెలిపారు. చిత్రం పూర్తయిన సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు పొందెందుకు వచ్చామని హీరోయిన్ విస్మయశ్రీ తెలిపారు. ఈ చిత్రంలో నాకు ఒక అవకాశం కల్పించిన దర్శకులు రక్షవీరంకు ఆలంపురం రవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 30వ తేదీన ఈ సినిమాను విన్ ఆప్ లో స్ట్రీమింగ్ చేయనున్నామని అందరూ సబ్స్క్రైబ్ చేసుకుని వీక్షించాలని హీరో పృథ్వి దండమూడి అన్నారు. ప్రధాన పాత్రల్లో ఆడుకాలం నరేన్,శత్రు, ప్రశాంత్ కార్తీ, వెంకీ లింగం, పురం రవి కుమార్ , మీర్జాక్ సూర్య, మల్లిడి రవి నటించగా మార్కస్ సంగీతం, రాహుల్ శ్రీ వాత్సావ్ సినిమాటోగ్రఫీ, ఎస్. జె .శివ కిరణ్ ఎడిటర్, పాటలు రెహ్మాన్, రాయలసీమ మాండలీకం కెంగార మోహన్ వహించారు.

# ప్రజా పాలన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

## - మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు



లింగాల,మేజర్ న్యూస్: ఇందిరమ్మ రాజ్యంలోనే అన్ని వర్గాలకు మేలు చేకూరుస్తుందని, ఇచ్చిన హామీలను అమలుపరచుతూ పేదరిక నిర్మూలన ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన సాగుతున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ సింగిల్ అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో ప్రజా పాలన లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రంగినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యాన్ని అందించాలని సంకల్పంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్, తాసిల్దార్ పాండు నాయక్ ,ఎంపీడీవో చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి అనిల్ ,ఉపాధి హామీ పథకం ఏపీవో ఇమామ్ అలీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన దండోరా కవిగాయక సభ

## -మార్క్సిస్టు ఉపాధ్యాయులు అబ్దుల్లా ఖాన్



నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : సమాజంలో డప్పే మొదటి మీడియా అని అన్నీ పోరాటాలకు డప్పే చాటింపని ఆ డప్పుకు న్యాయం జరుగాలని పిలుపిచ్చారు ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సింగిల్ విండో భవనంలో జరిగిన దండోరా కవి గాయక సభకు సామాజిక ఉద్యమకారులు కవి కాశన్న సభాధ్యక్షత వహించారు. కాశన్న మాట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు సమ్మతమే అని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెయ్యిగొంతులు లక్షడప్పులు చారిత్రక కార్యక్రమానికి మద్దతుగా దండోరా కవిగాయక సభకు ముఖ్యఅతిథిగా హాజరైన అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణ ప్రజాస్వామికమని,ముప్పైఏళ్లుగా మాదిగలు మాదిగ ఉపకులాలు పోరాటం చేస్తున్నారని అన్ని కమీషన్లు అన్ని పార్టీలు ప్రజాసంఘాలు కులసంఘాలు కవులు గాయకులు మేధావులు రచయితలు మద్దతిస్తున్నారని అందరూ ఎవరి వాటా వాళ్ళు పంచుకోవాలన్నారు.భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కోర్టు తీర్పును గౌరవించాలని ఎవరు వ్యతిరేకించినా రాజ్యాంగాన్ని అవమానించినట్లవుతుందని ఎబిసిడి వర్గీకరణకు అందరు సహకరించాలని ఫిబ్రవరి ఏడో తేదీన వేలగొంతులు లక్ష డప్పులకు మా మద్దతు వుంటుందని సిపిఎం పక్షాన,మైనారిటీల తరుపున మా మద్దతు ఉంటుందని తెలిపారు.అనంతరం కవులు గాయకులు ఎబిసిడి వర్గీకరణకు మద్దతుగా కవితాగానం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కవి దేవదానం, కరెంట్ బాలస్వామి,వనపట్ల సుబ్బయ్య, వహీద్ ఖాన్ ,సదుర్ల తిరుపతయ్య,దేవరాజు, ముచ్చర్ల దినకర్,యోగానందం, ఎజ్జు మల్లయ్య, చిక్కొండ్ర నాగయ్య,ఆర్కల రాజేష్, దేవరపాగ కృష్ణయ్య,విజయ్ కాంత్,డప్పు లక్ష్మణ్,చిన్నకొత్తపల్లి నర్సింహ్మా,కోళ్ల కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

## 9వ వార్డులో కౌన్సిలర్‌కు ఘన సన్మానం



నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్న్యూస్: ఘన తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమం కౌన్సిలర్ మహేష్ చేశారు అనంతరం కౌన్సిలర్ పదవి కాలం ముగియడంతో వార్డ్‌లోని అంగన్వాడీ టీచర్లుఆయాలు ఆశ వర్కర్లుమున్సిపల్ వాటర్ సిబ్బందిమున్సిపల్ శానిటేషన్ సిబ్బంది ఘనంగా వారందరినీ శాలువా, పూలదండ, మెమొంటో తో సత్కరించారు ఐదు సంవత్సరాలు మీరు చేసిన సహాయాన్ని ఎప్పటికీ మరువనని సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారుఅలాగే అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు, కౌన్సిలర్ యు మహేష్ కు సన్మానం చేశారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*– జాతీయ జెండాను ఎగరవేసిన ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి*

**మల్దకల్ మేజర్‌న్యూస్:** మల్దకల్ మండలం కేంద్రంలోని ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 76 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జుబేర్ మొహిద్దిన్, సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, ఎంపీ ఓ రాజశేఖర్, సమాచార అధికారి పెద్ద నరసన్న, సహాయ సమాచార అధికారి డి. సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, పెద్దపల్లి సీతారాం రెడ్డి, తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

***జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన తహసిల్దార్ జుబేర్ మొహిద్దిన్***

**మల్దకల్ మేజర్ న్యూస్:** మల్దకల్ మండలం కేంద్రంలోని ఆదివారం తహసిల్దార్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా తహసిల్దార్ జుబేర్ మొహిద్దిన్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 76 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఝాన్సీ రాణి, సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, ఆర్ఐ మదిలేటి, ఆర్ ఐ నాగిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అశోక్, జూనియర్ అసిస్టెంట్ నాగరాజ్, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, పెద్దపల్లి సీతారాం రెడ్డి, తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

***25వ వార్డులో గణతంత్ర వేడుకలు***

**మహబూబ్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రం గోల్ మజీద్ 25వ వార్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మన్ ఎండి.ఫయాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ గణతంత్ర స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాలకు, సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నదని అన్నారు. ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ప్రజలు ఐక్యం చేయడానికి దేశంలో భారత్ జోడో యాత్ర నిర్వహించారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పీర్ మహ్మద్ సాధిక్, మొయిజ్, అల్తాఫ్, మహ్మద్ హాఫీజ్, జాబెర్, మహ్మద్ జియా, మహ్మద్ జుబేర్, సమీర్, షోయబ్, హనీఫ్, బాబా తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నేతాజీ మార్గ్ వాసవి మాత చౌరస్తాలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మక్తల్ విహెచ్ పి పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు కే. సత్యనారాయణ గౌడ్, బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్. పట్టణ ప్రముక్ మూర్తి, సహ ప్రముక్ రామాంజనేయులు, విద్యార్థి ప్రముక్ అంబ్రెష్. ఏబీవీపీ వినయ్,వంశీ, మోహన్.బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

***జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం***

**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, నివాసంలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్,రైతు వేదిక, ఎంపీడీవో కార్యాలయం, జ్ఞాన సంగమ ప్రాథమికోన్నత పాఠశాల, జడ్పీ హైస్కూల్‌తో పాటు మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయల్లో జాతీయ త్రివర్ణ పతాకాన్ని అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.వెంకటేష్, ఎస్సై నవీద్, ఎంపీడీవో జానయ్య,ఎంపీఓ విజయలక్ష్మీ, మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్, పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్,జీహెచ్ఎం గణేష్ సింగ్, కిషోర్ కుమార్, ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్,నల్లే శివరాజ్, రాఘవేంద్ర, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమశేఖర్ గౌడ్, శ్రీనివాసులు ,నల్లే నర్సప్ప, రాధమహదేవ్, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణం లో కృష్ణ గోకులం పాఠశాలలో నిర్వహించిన దేశ భక్తి నృత్యం

















పోటీలలో గెలుపు పొందిన విజేతలకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బాహుమతులను అందించారు అంతకు ముందు పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణ చేశారు ఈసందర్బంగా అయన మాట్లాడుతు దేశ రాజ్యాంగం సావరిన్ సోషలిస్ట్ సెక్యులర్ డెమోక్రెటిక్ రిపబ్లిక్ ప్రజలకోసం న్యాయం సమానత్వం స్వేచ్ఛను కల్పిస్తుందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రచించిన రాజ్యాంగం దేశ ప్రజలకు స్వేచ్ఛ సౌదృత్వన్ని కలిగిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఉమాదేవి కోశాధికారి సంపత్ ధరక్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు

***ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ***

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవ సందర్భగా ఉదయం 8 గంటలకు బాలిక పెద్ద బస్టాండ్ ముందు ఆటో స్టాండ్ లో నారాయణపేట డ్రైవర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు రఘువీరు యాదవ్ 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ కౌన్సిలర్ నర్సింలు నాయకులు కాశీనాథ్ పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లు నారాయణ సాదికలి తదితరులు పాల్గొన్నారు

***జెండా ఆవిష్కరణ చేసిన కౌన్సిలర్ యు మహేష్***

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమం కౌన్సిలర్ యు మహేష్ చేశారు అనంతరం కౌన్సిలర్ పదవి కాలం ముగియడంతో వార్డ్ లోని అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి,శశికళ, ఆయాలు రేణుకా,రాధ,స్వప్న ఆశ వర్కర్లు దస్తమ్మ,నర్మదా మున్సిపల్ వాటర్ సిబ్బంది అంజి వెంకటేష్,అనిల్,పాండు మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది అనిత,తిమ్ము ఎలక్ట్రిషన్ పాషా వార్డ్ స్పెషల్ ఆఫీసర్ భాస్కర్ వార్డ్ ఆర్పీ రాధ మీడియా మిత్రుడు లక్ష్మణ్ ని కౌన్సిలర్ యు మహేష్ ఘనంగా వారందరినీ శాలువా, పూలదండ, మెమోంటో తో సత్కరించారు. ఈ ఐదు సంవత్సరాలు మీరు చేసిన సహాయాన్ని ఎప్పటికీ మరువనని సహకరించిన అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, ఆయాలు,ఆశ వర్కర్లు, కౌన్సిలర్ యు మహేష్ కు సన్మానం చేశారు అనంతరం మాకు ఇన్నిరోజులు సహకరించి మేము అడిగా పనులన్నీ చేసిందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆనంతరం జాతీయ నాయకులుగా చిన్నారుల వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు. ప్రభాత్ భేరి అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. చదువుకున్న పాఠశాలలో ఇప్పుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించడం అదృష్టమని హెచ్ఎం శివరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్, సోమశేఖర్ గౌడ్, నల్లే నర్సప్ప, బీరప్ప, బాలరాజ్, సాయిబన్న, అంజప్ప,ఉపాధ్యాయుల నరేందర్, అనిత, బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉదయం ప్రభాత బేరి అనంతరము పాఠశాల ప్రధానోపాధ్యాయులచే జాతీయ జెండా ఎగరవేయడము జరిగింది అనంతరం విద్యార్థులచే వివిధ రకాల సంస్కృతిక ప్రదర్శన లు మరియు విద్యార్థులకు మానసిక ఉల్లాసం కొరకు మల్లెల్ల సుధాకర్ చే ధ్వని అనుకరణ– మాట్లాడే బొమ్మ సహాయము తో అద్భుత మైన ప్రదర్శన ఏర్పాటు చేయనైనది. అనంతరము విద్యార్థులకు మిఠాయి పంపిణి జరిగింది.

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అయ్యవారి పల్లి గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు జి మాలతి యాదవ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్,మాజీ ఉప సర్పంచ్,వార్డు మెంబర్స్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

**చారకొండ: మేజర్ న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. మం డల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అద్దంకి సునిత, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఇసాఖ్రుసేన్, రైతువేదిక వద్ద ఏవో తనూజరాజు, పీఏసీఎస్ కార్యాలయం వద్ద పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ మంజుభార్గవి, ఎమ్మార్సీ భవణం వద్ద ఎంఈవో ఝాన్సీరాణి, సబ్‌స్టేషన్ వద్ద ఏఈ జానకిరామ్ నాయక్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ శంషోద్దీన్, పశువైద్యశాల వద్ద డాక్టర్ శివకుమార్, మండల సమాఖ్య కార్యాలయం వద్ద ఏపీఎం బాలచందర్, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చారకొండ శేఖర్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, జడ్పీ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎం భగవాన్ రెడ్డి, ఎస్సీ వసతిగృహం వద్ద వార్డెన్ మల్లయ్య, కేజీబీవీ పాఠశాల వద్ద ఎస్వో మంజులలు జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్ర పోల్యుషన్ కంట్రోలు బోర్డు సభ్యుడు ఠాకూర్ బాలాజీసింగ్ లతో పాటు పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, సింగిల్ విండో డైరక్టర్లు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**అమరచింత, మేజర్ న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అమరచింత మండలంలోని అన్ని గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అమరచింత మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు, పురపాలక కార్యాలయంలో కమిషనర్ నూరుల్ నజీబ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై సురేష్, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో అరవింద్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే మండల పరిధిలోని 14 గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ పంచాయతీలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం

**వంగూరు మేజర్‌న్యూస్ :** మండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవమును ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయమే విద్యార్థులచే ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ప్రభాత బేరి నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు గ్రామ పంచాయతీ ప్రభుత్వ కార్యాలయాలు పార్టీ కార్యాలయాలు యువజన సంఘాలు కుల సంఘాల కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఎగరవేశారు. తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ మురళీమోహన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో విజయభాస్కర్ రైతు వేదిక ముందు ఎం ఏ ఓ ప్రియదర్శిని మహిళా సమాఖ్య కార్యాలయం ముందు ఏపీఎం చంద్రయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను జరుపుకున్నారు. బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మురళీ మనోహరాచార్య అధ్యక్షతన గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు.

**లింగాల,మేజర్ న్యూస్:** భారత 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం లింగాల మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రభాతభేరిలో దేశభక్తిని ప్రేరేపిస్తూ ఇచ్చిన నినాదాలతో గ్రామాల ప్రధాన వీధులు మారుమ్రోగాయి. ముఖ్యంగా భారతమాత,వివిధ స్వాతంత్ర సమరయోధుల, జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.లింగాలలో పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండా ఎగురవేయడంతో ప్రారంభమైన జాతీయ పతావిష్కరణ కార్యక్రమం ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టళ్ళు,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. అంబటిపల్లి లో ఇండియన్ గ్లోబల్ స్కూల్ ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.విద్యార్థుల ఆటల పోటీల విజేతలకు కరస్పాండెంట్ నరసింహ గౌడ్ బహుమతుల ప్రధానం చేశారు.

### ఆర్మీ జవాన్‌కు ఘన నివాళులు
### రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాసింగ్

**చారకొండ మేజర్ న్యూస్ :** మండలంలోని మర్రిపల్లి గ్రామపంచాయతీలోని బోడబండ తండాకు చెందిన ఆర్మీ వీర జవాన్ మహిపాల్ నాయక్ విగ్రహానికి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాసింగ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ప్రెసిడెంట్ లస్కర్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ శంకర్ నాయక్, బంజారా జాతీయ కార్యనిర్వాహకన అధ్యక్షుడు వెంకట్, మహిపాల్ కుటుంబ సభ్యులు శ్రీను పాల్గొన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జల్లా గురువయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి గ్యార లక్ష్మణ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గజ్జ యాదయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ గుండె కొండలయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ గుండె యాదగిరి గౌడ్, జెసిబి వెంకటయ్య గౌడ్, మల్లేష్ నాయక్, గ్రామవాసులు తదితరులు పాల్గొన్నారు.

### బ్రైట్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుక

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకను ఆదివారం నిర్వహించారు.కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం జైన రాఘవేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.ఓంప్రకాష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల నృత్యప్రదర్శనలు ఆకర్షణగా నిలిచాయి.

### జాతీయ నాయకుల వేషధారణతో సాందీప పాఠశాల విద్యార్థులు

**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం చిన్నచింతకుంట మండల కేంద్రంలోని సాందీప పాఠశాలలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణతో చూపరులను ఆకట్టుకున్నారు వేషధారణ వేసిన చిన్నారులలో భరతమాతగా మానస తెలుగు తల్లిగా లతిక ఝాన్సీ లక్ష్మీబాయి గా శైలజ మహాత్మా గాంధీ గా రిషి తేజ అల్లూరి సీతారామరాజు గా కార్తీక్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గా శివానంద సుభాష్ చంద్రబోస్ గా తేజు నెహ్రూగా ఆదిత్య భగత్ సింగ్ గా విరాట్ మరియు మదర్ తెరిసాగా అఖిల తమ తమ పాత్రలతో గ్రామ పురవీధులలో తిరుగుతూ గ్రామస్తులను ఆకర్షించారు.జాతీయ నాయకుల వేషధారణ వేసిన చిన్నారులకు చిన్నచింతకుంట ఎస్సై ఆర్, శేఖర్ బహుమతులు అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ కాంతయ్య ప్రిన్సిపల్ కృష్ణయ్య ఉపాధ్యాయులు సుధాకర్ నవీన్ వెంకటేష్ రేవతి కవిత రాగిణి ఫాతిమా శ్రీలత దీనా రమ్య మేఘన స్వర్ణలత పాల్గొన్నారు

**నవాబుపేట్ మేజర్ న్యూస్** 76వ,గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నవాబుపేటలో"సగర్వంగా మువ్వన్నెల జెండా"రెపరెపలాడింది.మండల కేంద్రంలో ముందుగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ కేంద్రంలో మార్కెట్ చైర్మన్ హరలింగం జెండా ఆవిష్కరణ చేయగా,తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ జండా ఆవిష్కరణతో ముగిసింది,ఎంపీడీవో కార్యాలయంలోఎంపీడీవో జయరాం నాయక్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మాడెమోని నరసింహులు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విక్రమ్,రైతు సమాచార కేంద్రంలో ఎంఏఓ కృష్ణ కిషోర్, ఉన్నత పాఠశాలలో ఎంఈఓ నాగ్యా నాయక్, మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్, గ్రంథాలయ కార్యాలయంలో లైబ్రేరియన్ వెంకటేష్, మండల మహిళా సమైక్య కేంద్రంలో అధ్యక్షులు బాలమణి, వ్యవసాయ మార్కెట్ యాడ్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు బాలరాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రవణ్ కుమార్,కేజీబీవీ పాఠశాలలో ఎస్ఓ మాధవిలు జెండా ఆవిష్కరణలు చేశారు. ఈసందర్భంగా స్వాతంత్ర సమరయోధులు రంగారావు దొరను తహసీల్దార్ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్,జెకె ట్రస్ట్ అధ్యక్షులు నరసింహ చారి,మాజీ ఎంపీపీ కర్రోల్ల శ్రీనివాస్, నవాబుపేట్ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్,తెలంగాణ మత్స్యశాఖ సెక్రటరీ కోట్ల రాజేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు నీలకంఠ,ఎంపీఓ భద్రూ నాయక్, డిటి గాయత్రి, ఏపీవో జ్యోతి, ఏటీఎం జీవరత్నం, వివిధ పార్టీల నాయకులు,వ ుహిళా సహకార సంఘం సభ్యులు,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,గ్రామ పెద్దలు యువకులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
















**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, పోలీస్ స్టేషన్, వ్యవసాయ కార్యాలయము, తెలంగాణ వికాస బ్యాంక్, ఎస్ బీ ఐ , సమైఖ్య భవనం, సింగిల్ విండో కార్యాలయం, మండల ప్రజాపరిషత్, తహసీల్దార్ కార్యాలయంల దగ్గర అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. కందూరు ఉన్నత పాఠశాలలో ఆటల పోటీల, అడ్డాకుల ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ పోటీల విజేతలకు ఎంఈఓ కురుమూర్తి ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అడ్డాకుల మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి తహసీల్దార్ మదన్మోహన్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, కందూర్ లో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి, అడ్డాకులలో డీసీసీ కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఖాజాఘోరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండాజగదీష్, దేవరకద్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు షఫీ, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మదనపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి.శేఖర్ రెడ్డి నాయకులు దశరథ్ రెడ్డి, వేగనాథ్, శరత్ కుమార్ రెడ్డి, ఏపీఎం సుధీర్, ఆయుష్, పీ హెచ్ సీ వైద్యాధికారులు, యువకులు, మండల సమైఖ్య మహిళలు పాల్గొన్నారు.

**చిన్నచింతకుంట. మేజర్‌న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మండలపరిధిలోని ఆయా గ్రామాలలో జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా చిన్నచింతకుంట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ కే ఎల్లన్న ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీడీవో సుధాకర్ రెడ్డి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఆర్. శేఖర్. మండల వ్యవసాయ అధికారి కార్యాలయం. రాజేష్ ఖన్నా. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాహుల్. వెటర్నరీ ఆసుపత్రిలో వైద్యాధికారి, రాధా సత్య, మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట అధ్యక్షురాలు పద్మమ్మ గ్రామపంచాయతీ కార్యాలయం పంచాయతీ కార్యదర్శి సంతోష్. ఎస్సి, హాస్టల్. వార్డెన్. విజయ్ కుమార్. బీసీ హాస్టల్. వార్డెన్. రాములు. కేజీబీవీ. ఎస్. ఓ, హేమలత విద్యుత్ కార్యాలయం ఏ ఈ సురేష్ బాబు ప్రభుత్వ ప్రైవేటు .పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాలలో ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు జాతీయ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు యువకులు మహిళలు పాల్గొన్నారు

**కోయిలకొండ మేజర్ న్యూస్:** జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలో పారుపల్లి శ్వేతా విద్యా మందిర్ హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వేసినా వేషధారణలు పలువురుని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా విద్యార్థులు వివిధ పాటలకు నృత్యాలు చేశారు. అంతకుముందు జాతీయ జెండాను శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సువార, శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### లాల్ కోట జడ్.పి.హెచ్.ఎస్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్** మండల పరిధిలోని లాల్ కోట గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమం అధ్యక్షులుగా చిన్న చింతకుంట మండల విద్యాధికారి మురళి క్రిష్ణ పథకవిష్కరణ చేశారు అనంతరం కార్యక్రమం ప్రాముఖ్యతాను వివరించారు. రాంజ్యాంగం అమలు పరచి జాతికి అందించిన రోజుగా బివరించడం జరిగింది. దేశ భక్తి గేయాలు, నృత్యాలు ఉపన్యాసాలు పెద్దల సందేశాలు స్పోర్ట్స్ విజేతలకు మాథ్స్ క్విజ్ విజేతలకు కరాటే ప్రదర్శన వారికీ మెడల్స్ అందజేయడం జరిగినది. గ్రామ పెద్దలు వేణు గోపాల్ కృష్ణయ్య వెంకటేష్ విద్యార్థుల తల్లిదండ్రులు ఆధిక సంఖ్యలో పాల్గోని కార్యక్రమం విజయవంతం చేశారు పాఠశాలకు వేణుగోపాల్ కార్డు లెస్ మైక్ ప్రకటించారు. అనతరం మిఠాయిలు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగయ్య , రాజశేఖర్, సావిత్రి ,శివకుమార్, రాఘవేందర్, సి అర్ పి విజయసింహ తదితరులు పాల్గొన్నారు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా ఎన్సిసి క్యాడెట్లు ప్రదర్శించిన పరేడ్ డ్రిల్ వేడుకతో నిర్వహించారు.ఎన్సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు మరియు కళాశాల సిబ్బందితో కలిసి ర్యాలీగా వెళ్లి బస్టాండ్ కూడలి దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య. వి. రాజేంద్రప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్, డాక్టర్ హరిబాబు, డాక్టర్ లక్ష్మీనరసింహారావు, ఉషా లక్ష్మి, సుధాకర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

### రిపబ్లిక్ డే స్ఫూర్తితో అభివృద్ధి కోసం పాటుపడుతాం
### – డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**మహబూబ్‌నగర్,మేజర్ న్యూస్:** రిపబ్లిక్ స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతామని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గణతంత్ర రోజున నాలుగు పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీజీఎంఎఫ్ సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, ఎన్పీ.వెంకటేశ్, వసంత, బెక్కరి మధుసూదన్ రెడ్డి, మోహన్ యాదవ్ నాయకులు రాములుయాదవ్ అజ్మత్ అలీ, అవెజ్ , బాలస్వామి, ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
27 జనవరి 2025

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు














**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణం, మండల పరిధిలోని గ్రామ పంచాయతీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహమ్మద్ షేక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ శ్రీను నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, కోర్టు ఆవరణలో న్యాయమూర్తి శ్రీదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇబ్రహీం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట్ రాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, పోలీస్ స్టేషన్ లో డిఎస్పి వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సెక్రటరీ భగవంతు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సింగల్ విండో కార్యాలయంలో సీఈఓ వెంకట్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ శంకర్ నాయక్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో సురేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, పంచాయతీరాజ్ కార్యాలయంలో పంచాయతీరాజ్ డిఇ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ ఆనంద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఎం వి ఐ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు, కుల సంఘ భవనాలలో ఆయా సంఘ అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, వాసవి క్లబ్ భవనంలో ప్రముఖ వ్యాపారవేత్త జూలూరి రమేష్ బాబు జాతీయ పతాకన్ని ఆవిష్కరించారు, వృద్ధాశ్రమంలో నిర్వాహకులు వెంకటయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో కమిషనర్ మహమ్మద్ షేక్, మాజీ సర్పంచ్ లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్లు గోరటి శ్రీను, ఎజాస్, బాలు నాయక్, నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ యాదవ్, శాన్వాస్ ఖాన్, శ్రీధర్ రెడ్డి, సతీష్, హనుమ నాయక్, రమకాంత్ రెడ్డి, బొమ్మ ఆంజనేయులు, రామ్ పర్వతాలు, పర్షపాకుల శేఖర్, సైదులు యాదవ్, నేరటి చిన్న, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఆరిఫ్, ఆంజనేయులు, కుల సంఘ నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రజలు తదితరులు ఉన్నారు.

**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని. జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ... ఎందరో మహానీయుల త్యాగాల వల్ల ఈ గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు.ఈ గణతంత్ర వేడుకలకు మక్తల్ నియోజకవర్గం లోని వివిధ మండలాల గ్రామాల జనసేన పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

**ధరూర్ మేజర్న్యూస్:** మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి చేతులమీద పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పెద్దలు యూత్ పాల్గొనడం జరిగింది.వచ్చిన వారందరికీ మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వియజ్ మోహన్ రెడ్డి మైనుద్దీన్ మాజీ జడ్పీటీసీ కరెన్న రాజారెడ్డి,జకర్ వెంకటేష్ నాయుడు, కురువ కిష్టప్ప అబ్రహం సంజీవ్ సత్యన్న దేవదాసు డి దేవదాస్ నాగన్న సాక్షి నరసింహాలు రవి, విలేకరు రవి, విలేకరి వెంకటన్న, విలేకర్ శాంతన్న,వాహిద్ రాముడు దేవన్న సత్తన్న తదితరులు పాల్గొన్నారు

**ధరూర్ మేజర్న్యూస్:** మండల కేంద్రంలోని డి.ఆర్. శ్రీధర్ కార్యాలయం నందు డిఆర్ శ్రీహర్ష ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. డిఆర్ శ్రీధర్ కార్యాలయం నందు పతాక ఆవిష్కరణ కార్యక్రమంను గ్రామ పెద్దలు విజయ్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పెద్దలు యూత్ పాల్గొనడం జరిగింది. వచ్చిన వారందరికీ మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, రాజారెడ్డి, వెంకటేష్ నాయుడు, కురువ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అయ్యవారి పల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పారిశుధ్య సిబ్బంది కి ఘనంగా సన్మానం చేసి,వారికి పరిశుభ్రంగా ఉండేలా తగిన వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలపై జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఇందిరా గాంధీ చౌరస్తాలో వివిధ పాఠశాల విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషధానాలతో దేశభక్తి పాటలతో పాడుతూ నృత్యాలు చేస్తూ కార్యక్రమాలు నిర్వహించారు.

**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్జరుపు కున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. మండల పరిధిలోని కల్వల్ సిపూర్ గ్రామానికి సంబంధించిన జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నర్వ మండలంలో జరిగినటువంటి క్రీడల్లో కల్వాల్ హై స్కూల్ విద్యార్థులు వాలీబాల్ ఆటలో ముందంజలో ఉన్నారని తెలిపారు. సిపూరు పాఠశాలలో విద్యార్థులు ఉపన్యాసాలతో, ఆటలతో పాటలతో ఎంతో ఆనందంగా అలరించారు. కల్వాల్ హై స్కూల్ ఉపాధ్యాయులు రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం గురించి రాజ్యాంగంలో ఉన్న చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. పదవ తరగతిలో మంచిగ చదివి 10/10 మార్కులు ఎంతమంది తెచ్చుకుంటే ఒక్కొక్కరికి 5000 రూపాయలు ఇస్తానని ఉపాధ్యాయులు రవికుమార్ హామీ ఇచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి కూడా 10/10 తెచ్చుకున్న వాళ్లకు 3000 రూపాయలు ఇస్తానని విద్యార్థులకు తెలిపారు. యువ నాయకుడు ఆనంద్ మాట్లాడుతూ హైస్కూల్లో అన్ని ఏర్పాట్లు ఉన్న కూడా, ఆటలు ఆడుకోవడానికి క్రీడామైదానం లేదు అని, అదేవిధంగా చుట్టుముట్టు కాంపౌండ్ వాల్ ఉన్న గుర్తుతెలియని వ్యక్తులు బీరు బాటల్ పగలగొట్టడం, త్రాగే నీరు నల్లలు విరగట్టడం లాంటి పనులు చేస్తున్నారని, కావున రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఉపాధ్యాయులకు నాయకులకు తెలిపారు. స్పందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి సిసి కెమెరాకు తన వంతు సహాయంగా 5000 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆటలు ఆడిన విద్యార్థులకు బహుమతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బా నర్సింలు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బి ఆంజనేయులు, దాసరి గోపి, బిజెపి నాయకులు గుండారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివారెడ్డి, రాము, తమన్న యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్‌లోని మాంటిస్సోరి పాఠశాలలో రిపబ్లిక్ డే వేడుకలు అత్యంత శోభాయమానంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం జాతీయ గీతం “వందేమాతరం”తో ఘనంగా ఆరంభమైంది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి. నాగలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలకు శ్రీకారం చుట్టారు. విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో నిర్వహించిన మార్చ్ పాస్ట్ అందరినీ ఆకట్టుకుంది. గణతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఆలోచనాత్మక ఉపన్యాసాలు, ఆహ్లాదకరమైన పాటలు, భావోద్వేగభరిత నాటికల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. అంతేకాక, అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకకు మరింత వైభవాన్ని చేకూర్చాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ కె. ఎన్. వి. రవి ప్రకాశ్ భారత రాజ్యాంగం విశిష్టతను, దేశ ప్రజాస్వామ్య విలువలను విద్యార్థులకు విశదీకరించారు. దేశ భవిష్యత్ యువతకు ప్రేరణనిచ్చేలా ఆయన ప్రసంగం సాగింది. ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహభరితంగా పాల్గొని దేశభక్తిని చాటారు. రిపబ్లిక్ డే వేడుకలు పాఠశాల సముదాయంలో స్ఫూర్తిని, దేశప్రేమను నింపాయి.

**అలంపూర్ మేజర్న్యూస్:** అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ లో 76వ భారత గణతంత్ర దినోత్సవము సందర్భంగా న్యాయమూర్తి మిథున్ తేజ జాతీయపతాకాన్ని ఎగుర వేశారు అనంతరం పాఠశాల విద్యార్థులకు పెన్నులు నోట్ పుస్తకాలను, మిఠాయిలను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ అడ్వొకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ , కోశాధికారి గవ్వల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు యాకోబు , కార్యదర్శి ఆంజనేయులు , సహాయకార్యదర్శి చిన్న కిషన్ రావు , అసోసియేషన్ సభ్యులు శ్రీమతి రాజేశ్వరి , తిమ్మారెడ్డి , నాగరాజు యాదవ్ , శ్రీధర్ రెడ్డి , ఏజిపి మధు , మాజీ ఏజిపి నర్సింహా , సునీల్ కుమార్ , వెంకట్రాముడు , మధు వెంకటేష్ , గజేంద్రగౌడ్ , అఫ్రోజ్ , సీనియర్ అడ్వకేట్ ఈదురు బాషా , ఏపీపీ కార్తీక్,కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి తో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు సురేష్ కుమార్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి అయి సాంకేతికంగా దేశం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ న్యాయస్థానాలలో కక్షిదారులకు , బాధితులకు న్యాయం అందడంలో ఆలస్యం అవుతుందని వారికి సత్వర న్యాయసేవలు అందించడానికి న్యాయావాదులతో సహా సంబంధిత అధికారులందరూ బాధ్యతగ పని చేసినప్పుడే స్వతంత్ర పలాలు అందరికి చేరినట్లు అవుతుందని ఆయన అన్నారు .

**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలోని 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ మండల ఆఫీసులో గ్రామాలలో పాఠశాలలో అంగన్వాడీ కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు తో కలిసి గ్రామ ప్రజలు యువకులు 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది కార్యక్రమంలో ఎమ్మార్వో తిరుపతి. ఆర్ ఐ. సర్వేర్ గోపాల్. మాజీ ఎంపీపీ శాంతి రంగయ్య. అనంతయ్య గుప్త. వేణు గౌడ్. పత్తి గోపాల్ . పంచాయితీ సెక్రటరీ అంగన్వాడి సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు

**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆట పోటీలు నిర్వహించడం జరిగింది. ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు సామజిక సేవకార్యకర్త సయ్యద్ గూడూషా విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. గూడూషా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి విద్యార్థులకు చదువులోనైనా క్రీడలోనైనా ఏదైనా అవసరం వస్తే తన వంతు సహాయంగా అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలలో పాల్గొన్నా జిల్లా సిపిఎం నేతలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలలో నారాయణపేట జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్ రామ్ ఆంజిలయ్య గౌడ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యం ,రాజ్యాంగమును కాపాడాడంలో సీపీఎం పార్టీ ముందుంటుందన్నారు. ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అమలవుతుందని 13 హామీలు అమలు కావడం లేదని అని అన్నారు. గత కెసిఆర్ నిరంకుశ ప్రభుత్వం మాదిరిగానే నేటి కాంగ్రెస్ పాలన పోకడలు కనబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాన్యమైనా విద్య, వైద్యం పేదలకు అందించాలనీ, సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలిపారు. కార్మికుల, రైతులు, విద్యార్థి యువజన సకల జనుల సమస్యల పరిష్కారం కోసం మేధో మధనం జరుగుతుందని వాటి సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమ ప్రణాలికా రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు

## యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

### - వీసీ ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** ఆదివారం పాలమూరు యూనివర్సిటీ పరిపాలన భవనము నందు గణతంత్ర దినోత్సవ%శీ% ను పురస్కరించుకొని ఉపకులపతి ఆచార్య జీఎం శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ చెన్నప్ప , ఇతర అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.వీసీ మాట్లాడుతూ ,డా అంబేద్కర్ ఎన్నో కష్టాలు పడి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులలో భారత రాజ్యాంగము ను రచించారాని ,పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, భారతదేశంలో వ్యవసాయం రంగం ప్రధాన సమస్యలు ఎదుర్కొంటుందని, విద్యార్థులు, శాస్త్రవేతలు ఆ సమస్యల పై పరిశోదనలు చేసి, సమాజానికి ఉపయోగపడాలని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప మాట్లాడుతూ, భారత దేశం లో రాజ్యాంగం అత్యున్నతమైనదని,రాజ్యాంగం ప్రకారంగా నడుచుకోవాలని అన్నారు. కార్యక్రమం లో ఓ ఎస్ డీ డా మధుసూదన్ రెడ్డి ,అధ్యాపకులు పీడీ శ్రీనివాస్ ,బోధనేతర సిబ్బంది వెంకటేశ్వర్లు , రవీందర్ విద్యార్థులు ఉన్నారు.

## గుడి పునర్నిర్మానానికి గ్రామస్తుల సమావేశం



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలం కేంద్రంలోని గ్రామ దేవత కర్రెమ్మ, గుడి నిర్మానానికి కై గుడి వద్ద ఆదివారం గ్రామస్తులు సమావేశం అయ్యారు. ఈసందర్భంగ ఊరిలోని అన్ని వర్గాల ముఖ్యులు పాల్గొన్నారు. గత60 ఏండ్ల క్రితం నిర్మించిన ఈ గ్రామ దేవత గుడి ప్రస్తుతం సిదిలవస్తలో ఉన్నది, కాబట్టి గ్రామానికి అన్ని వర్గాల ప్రజలు ఈ గుడిలో మొక్కులు తీర్చుకు0టారు, ఈ గుడిని పూర్తిగా తీసేసి అదునాతన పద్ధతులతో నిర్మించాలనే ఆలోచనలతో చర్చించారు. గ్రామంలో అందరి సహయ సహకారాలతో నిర్మించాలని, నిర్ణయించుకున్నారు. గ్రామంలో ఉన్నత వర్గాల వారి సహాయం అవసరం అని అందుకు అందరు సహకరించాలని తెలిపారు. ఈ సయావేశంలో ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
### - సంక్షేమ పథకాల మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అంద చేత



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ ఉద్దేశంతో తో అయితే ప్రజా పాలన అందిస్తున్నారో, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలని,ప్రజా పాలన లక్ష్యం నెరవేరాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఈరోజు నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి జయేందిర బోయితో కలిసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు ఎంపిక పత్రాలను అందజేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ ఏ ఒక పేదవాడు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో పలుమార్లు లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మీ కోసం, మీ సంక్షేమం కోసమే ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, అధిక శాతం నిధులను రైతుల కోసం, గ్రామాల్లో ఉన్న అక్క చెల్లెళ్ల కోసం ఖర్చు చేయాలని ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు. పారదర్శకంగా ఎవ్వరి మధ్యవర్తిత్వం లేకుండా అర్హులైన ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. రైతు భరోసా కింద పెంచి సంవత్సరం కు 12 వేల రూ.లు అందిస్తామని అన్నారు .సన్న బియ్యం కు ప్రభుత్వం 500 రూ.లు బోనస్ అంద చేసినట్లు,సన్న వడ్ల ఉత్పత్తి పెరిగిందని అన్నారు. సన్న బియ్యం రేషన్ కార్డు దారులకు, పాఠశాలలకు సరఫరా చేస్తామని అన్నారు. ఇంకా ఎవరైనా రాని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు అనంతరం నూతనంగా ప్రారంభించిన సంక్షేమ పథకాలకు సంబంధించిన ఎంపిక పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. దోన్పాల్‌లో సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన కలెక్టర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం దోన్పాల్ గ్రామంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సంధ్భంగా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ వేడుకల రోజున సంక్షేమ పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ అభిమతం అని, నిరంతర ప్రక్రియగా ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని రెవెన్యూ ప్రతియాండలం లో మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అర్హత కలిగిన వారు ఏ ఒక్కరూ మినహాయించబడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేశామని కలెక్టర్ తెలిపారు. .అనంతరం ఆయా పథకాల కింద అర్హులైన లబ్దిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంబాద్ స్పెషల్ ఆఫీసర్ డి.అర్.డి. ఓ నర్సింహులు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఆర్డీవో, తహసీల్దార్, ఎంపిడిఓ, మండల,గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలులిఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

### - మిట్ట సదగోడులో లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ



**వంగూరు మేజర్ న్యూస్.** అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలను అందించి ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన ఆదివారం మండల పరిధిలోని మిట్టసదగోడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్ననాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ మండల స్పెషల్ ఆఫీసర్ చెన్నయ్య కల్వకుర్తి ఆర్డీవో శీను నాయక్ తహసిల్దార్ మురళీమోహన్ ఎంపీడీవో విజయభాస్కర్ ఎంఏఓ ప్రియదర్శిని డిప్యూటీ తహసిల్దార్ వెంకటరమణ కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారాయణరెడ్డి ఏపీవో శివశంకర్ గౌడ్ ఏపీఎం చంద్రయ్య గ్రామ కార్యదర్శి మహేందర్ వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు : డీసీవో రఘునాథ్ రావు




**చారకొండ: మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని డిసివో రఘునాథ్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులందరికి అందుతాయని డీసీవో చారకొండ మండల ప్రత్యేక అధికారి రఘునాథ్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని గోకారం గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాలను అధికారులు ప్రారంభించారు. అర్హులైన లబ్దిదారుల పేర్లను అధికారులు చదవి వినిపించారు. అర్హులుగా వుండి దరఖాస్తు చేసుకొన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందజేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు 160, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 30, రేషన్ కార్డులు 161, రైతు భరోసా 1206 మందికి పథకాల మంజూరు పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునిత, ఎంపీడీవో ఇసాక్ హుసేన్, ఏడీఏ కిరణ్, ఏవో తనూజరాజ్, ఎంపీవో వెంకటేష్, డీప్యూటి తహసీల్దార్ విద్యాధరిరెడ్డి, ఏపీవో లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీనునాయక్, ఆ రైలు భరత్, రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ రాజు, ఏఈవోలు వంశీ, మహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవులు, నాయకులు, మాజీ ప్రజాప్రతి నిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసి నాయకులు పై ఆరోపణలు సరికాదు

### - 1104 ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ సబ్ డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్



**వెల్దండ, మేజర్ న్యూస్ :** 1104 ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ పై 327 యూనియన్ నాయకుల ఆరోపణలు సరికావని 1104 ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ సబ్ డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఆదివారం వెల్దండ సబ్ స్టేషన్ ఎదుట 1104 యునియన్ ఎలక్ట్రిసిటీ కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. 1104 యూనియన్ ఎలక్ట్రిసిటీ కార్మికులు రాఘవేందర్ గౌడ్ విధులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించిన 327 యూనియన్ నాయకులను మా కార్మికున్ని ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తారని అడిగిన 104 యూనియన్ నాయకులు పై నిరాధారమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు ఎంత వరకు సమంజసం అన్నారు. మా యూనియన్ కార్మికుని విధులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించిన యూనియన్ 327 నాయకులపై షకపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి సంఘటనలు ఉన్నరావతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ లైన్ ఇన్స్పెక్టర్ లష్కర్. మల్లేష్. యాదయ్య, శ్రీనివాస్, జైఎల్ ఎం రామకృష్ణ ఏ ఎల్ ఏం సాంబశివుడు సిబ్బంది రవి నరేష్,గిరి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



గండీడ్ మేజర్ న్యూస్:పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను ఆదివారం గండీడ్ మండలం జానం పల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రైతు భరోసా, ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానంపల్లి గ్రామానికి చెందిన 82 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుంది అన్నారు.సాగు చేసుకునే ప్రతి ఎకరానికి రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని అన్నారు.బిఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో చెప్పిన విధంగా ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,పిసిసి సభ్యులు నరసింహారావు,ఎంపీడీవో దేవన్న,డిప్యూటీ ఎమ్మార్వో మాధవి, పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,నాయకులు అనంత లక్ష్మారెడ్డి, పుల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఆశి రెడ్డి, రాములు,ఆశన్న,ప్రభాకర్ రెడ్డి, మోహన్ నాయక్,పులిందర్ రెడ్డి,కొట్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ, కల్వర్టు పనులకు శంకుస్థాపన



మక్తల్ మేజర్ న్యూస్ మున్సిపాలిటీ కేంద్రంలోని 4వ వార్డు లో 5 లక్షలతో నిర్మించనున్న 75 మీటర్ల డ్రైనేజీ, 6 కల్వర్టు నిర్మాణానికి నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో నిర్మించనున్న పనులకు మున్సిపల్ చైర్మన్ బల్వేద్ పావని మల్లి కార్జున్, వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 76వ గణతంత్ర దినోత్సవం రోజు ఈ పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ప్రసన్న బలరాంరెడ్డి, అర్చన, ఇర్ఫాన సుల్తానా, అన్వర్ హుస్సేన్, ఎరుకలి మొగులప్ప, జగ్గాలి రాములు,గొల్లపల్లి నారాయణ, వార్డు సభ్యులు చీరాల రామ్ మాధవ్, తిరుపతి వెంకటేష్, గురజాల అంజప్ప, దొంగుల బాలరాజు,తీంగిలి నర్సిములు, కన్నొడ్డి నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## కడుకుంట్లలో నవభారత్ యూత్ కమిటీ నూతన ఎన్నిక



వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామంలో నవభారత్ యూత్ కమిటీని గ్రామ ప్రజలు యువకుల సమక్షంలో నూతన ఎన్నిక జరిపారు. అధ్యక్షులుగా కదిరే సురేష్ ఉపాధ్యక్షులుగా వంశీ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా చింటూ కోశాధికారి ప్రవీణ్ కార్యదర్శిగా కండ్రిని శ్రీకాంత్ క్రీడా కార్యదర్శి వెంకటేష్ యాదవ్ సహాయ కార్యదర్శిగా రాజేష్ నాయుడు, విష్ణు, శివ సలహాదారులుగా తిరుపతయ్య గౌడ్, రవికిరణ్, గోవర్ధన్, బాలకృష్ణ, చిన్నారెడ్డి, వెంకటేష్ తదితరులను ఎన్నుకున్నారు.

# పేద ప్రజలకు నాలుగు పథకాల కానుక

### - ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



ధరూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అల్వాపాడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన భాగంగా 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారికి అర్హులైన ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ హాజరయ్యారు. ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్, చేతుల మీదుగా ఈ నాలుగు పథకాలలో అర్హులైన వారికి పత్రాలను అందించడం జరిగింది.ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కి గ్రామ మాజీ సర్పంచ్, నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగింది. నేడు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రొసీడింగ్ పత్రము ను అందించడం జరుగుతుంది. రేపటి నుండి రైతులకు రైతు ఆత్మీయ భరోసా కింద వారి ఖాతాలో 6000 జమ చేయబోతుంది . ఇందిరమ్మ రైతు భరోసా కూడా రేపటినుండి ప్రభుత్వ అమలుపరిచిన పథకాలు ప్రజలకు వర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా రేషన్ కార్డులు లేక ఆహారభద్రత కార్డు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులను పడేవారు కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వర్తించే విధంగా అదేవిధంగా రేషన్ ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యము అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చు కోడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా సాయ శక్తుల కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నాలుగు పథకాలు రేపటి నుండి ప్రజలకు వర్తించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టారు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నాలుగు పథకాలను నాలుగు పథకాలను నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలోని ఒక గ్రామంలో ఆవిష్కరణ ప్రోగ్రామ్ము నిర్వహించడం జరుగుతుంది. మొదటి కార్యక్రమం ధరూర్ మండలం అల్వాలపాడు గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ రైతులకు గతంలో 4000 రూపాయలు ప్రభుత్వం అందిస్తే నేడు ప్రభుత్వం ప్రతి ఒక్క వ్యవసాయ సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఎలాంటి వ్యవసాయం భూమిలేని వారికి కూడా ఉపాధిహామీలో 20 రోజులు పని చేసిన వారికి కూడా ప్రభుత్వం సంవత్సరానికి 12,000 ఆర్థిక సాయం చేయడం జరుగుతుంది అని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కూలి గుడిసె లేకుండా చేయాలని ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3500 మంజూరు చేయడం జరిగింది. ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లలో ఐదు లక్షల రూపాయల ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలి - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్: నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు చుకుని ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డితో కలిసి కలెక్టర్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. పరేడ్ మైదానంలో పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులకు ఘన నివాళులు అర్పిస్తూ కలెక్టర్ మాట్లాడారు. నిరుపేదలు ప్రతి ఒక్కరికీ సొంత ఇంటికళ నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, ఈ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తోందన్నారు. గృహజ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోందని, జిల్లాలో ఇప్పటి వరకూ 1,17,608 జీరో బిల్లులు జారీచేయడం జరిగిందని, మొత్తం 75,380 కుటుంబాలకు ఈ పథకంతో లబ్ధిచేకూరుతోందన్నారు. ఈ పథకం కింద ఇప్పటివరకూ ప్రభుత్వం 15.32 కోట్ల రూపాయల సబ్సిడీ అందజేసిందని ఆమె తెలిపారు. నారాయణపేట జిల్లాలో 102 కొనుగోలు కేంద్రాల ద్వారా 12,700 రైతుల నుండి 208.46 కోట్ల విలువైన 89,852 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, సన్నరకానికి క్వింటాల్ కు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికై మనమందరం కంకణబద్ధులం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. అభివృద్ధి పనుల నిర్వహణకు శాంతి భద్రతలు చాలా ముఖ్యమైనవని, శాంతి భద్రతల నిర్వహణకు అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న సమరయోధులు, శాసన సభ్యులు, అందరు ప్రజాప్రతినిదులు, జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా ఎస్.పి, వివిధ శాఖల జిల్లా అధికారులను, స్వచ్ఛంద సేవ సంస్థలను, పాత్రికేయులు, జిల్లా ప్రజలందరినీ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికై మనమంతా పునరంకితమవుదామని విజ్ఞప్తి చేస్తూ, ప్రగతి బాటలో ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్.ఎస్ అధికారి ప్రసాద్ రెడ్డి, ఆర్డీఓ రామచంద్రనాయక్, జిల్లా అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏక గ్రీవంగా ఎన్నికైన ఫ్రెండ్స్ యువజన సంఘం పాలక మండలి



మదనాపురం మేజర్ న్యూస్ : మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వ్యవస్థాపక అధ్యక్షులు,సీనియర్ సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా రవీందర్ యాదవ్, జనరల్ సెక్రెటరీగా అశోక్, వైస్ ప్రెసిడెంట్ గా, కన్వీనర్ సుంకాల కురుమన్న,వాకిటి శివ, కాల్వకాడి శివ, ట్రెజరర్ నరసింహ, గేమ్స్ సెక్రెటరీ, కాకి మహేష్ (ఆర్మీ ), నాయిని నవీన్, కల్చరల్ సెక్రెటరీ వంగురు రాములు, కమిటీ సభ్యులుగా వడ్డే కృష్ణ, భీమ్ రాజు, మొండి మహేష్, నాయిని మహేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ : ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



నవాబుపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతుబంధు,రైతు ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని లబ్దిదారులకు పంపిణీని అధికారికంగా మండల పరిధిలోని దేపల్లి గ్రామంలో జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు పత్రాలను మహబూబ్ నగర్ జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు రైతుబంధు,రైతు ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డుల మంజూరు,ఈ పథకాలు నిరంతర ప్రక్రియ అని రానివాళ్లు బాధపడరాదని ఖచ్చితంగా అర్హత ఉన్న వాళ్ళందరికీ దఫాలుగా ప్రభుత్వం యొక్క పథకాలు లభిస్తాయని.పార్టీలకు అతీతంగా నిజమైన లబ్దిదారులకు న్యాయం జరగాలని ఆదిశగా ప్రభుత్వ అధికారులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్,ఏఎంసీ చైర్మన్ హరలింగం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,ఏఎంసీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ దేపల్లి వెంకటేష్ గౌడ్,కొల్లూరు వాసు యాదవ్, నవాజ్ రెడ్డి,కొల్లూరు ఖాజా,శ్రీహరి రమేష్ గౌడ్,ప్రేమ్ చంద్,కోట్ల రాజేష్,బంక మల్లేష్ యాదవ్,బంక ఆంజనేయులు, కొల్లి నరసింహులు,చిర్ర సత్యం,ఎరుకలి రాము కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు నీలకంఠ, రాజశేఖర్, ఎంపీడీవో జయరాం నాయక్,తాసిల్దార్ శ్రీనివాస్,ఎంఎఓ కృష్ణ కిషోర్,ఎంపీఓ భద్రు నాయక్,డిటి గాయత్రి,ఏపీవో జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు



**నవాబుపేట్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని కారుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు76వ,గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తాగునీటి సమస్యను తీర్చడానికి తాము చదువుకున్న పాఠశాలలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటుచేసి,పాఠశాలపై వారికున్న ప్రేమను చాటుకున్నారు. ఈకార్యక్రమంలో 1990-91విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు పుష్పశ్రీ మల్లమ్మ, నరసింహులు గౌడ్,విక్రమ్,బాలస్వామి,సిద్దోటం వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, మల్లేపల్లి శ్రీనివాస్,రవి,శంకర్,రేవల్లి వెంకటయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జెఎన్టి యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో రూపొందించిన 2025 ఏడాది నూతన సంవత్సర క్యాలెండర్‌ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, ముడా, మున్సిపల్ చైర్మన్లు ఒబేదుల్లా కొత్వాల్, లక్ష్మణ్ యాదవ్, ఆనంద్ గౌడ్ తో కలిసి ఆవిష్కరించారు. ఆదివారం క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రతినిధులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు .రియల్ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు,ఏజెంట్లు, కొనుగోలుదారులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో ఉన్నాయని, ప్రభుత్వం తరపున లోతైన చర్చ జరుగుతుందని, అన్ని అంశాలను దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కారం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవ్ ముదిరాజ్, ఏపీ మిథున్ రెడ్డి, మహబూబ్ న గర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జేఏసీ చైర్మన్, కో -చైర్మన్, కన్వీనర్లు అహ్మద్ అలీ, హైదర్ అలీ, చందు యాదవ్, బాబు నాయక్, కృష్ణయ్య, రవి కిరణ్, వైస్ చైర్మన్ లు వెంకటేష్ గౌడ్, హరిబాబు, ప్రవీణ్ కుమార్, శివారెడ్డి, రియాజుద్దీన్, దిలీప్ కుమార్, స్పొక్ పర్సన్ ఎల్ రమేష్ , అనుపటి రామస్వామి, బిల్డర్లు ఏజెంట్లు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ పంపిణీ చేసిన అడ్వొకేట్ కృష్ణ



**పాలమూరు మేజర్ న్యూస్:** న్యాయవాది తగిలి కృష్ణ ఆదివారం కుమ్మరి వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్ లు, పెన్నులు, పెన్సిల్ అందజేశారు. ఆదివారం జరిగిన 76 గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులను చదువు లో ప్రోత్సాహం అందించాలని ఉద్దేశ్యంతో ముందుకు వచ్చానన్నారు. బాల బాలికలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని,ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే కఠిన శిక్ష పడే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని తల్లి దండ్రులు, , గురువుల పట్ల గౌరవం తో ఉండాలని సూచించారు. సమయం చాలా విలువైందని శ్రద్ధగా చదువు కోవాలని,అర్థం కాని అంశాలు,తెలియని విషయాలను గురువులను అడిగి తెలుసు కోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం గణతంత్ర వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలను విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఉపాధ్యాయులు అంతిరాం నాయక్, పుష్పలత రాములు ,శ్రీనివాసులు, రఘు ,శిరీష, కవిత, ఛాత్రోపాధ్యాయులు లింగం ,రేణుక, రాజేశ్వరి, విద్యావతి పాల్గొన్నారు.

# సామాన్య మధ్యతరగతి కి నష్టం చేసే సర్క్యులర్లను రద్దు చేయాలి

## - రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జేఏసీ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** తమ భవిష్యత్తు అవసరాలకు ప్లాట్లు కొనుక్కునే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే జీ -2/257/2018 సర్క్యులర్లను రద్దు చేయాలని మహబూబ్నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జేఏసీ ప్రతినిధులు కోరారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు,ఏజెంట్లు, కొనుగోలుదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆదివారం అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్,కో చైర్మన్, కన్వీనర్ లు అహ్మద్ అలీ, హైదర్ అలీ, చందు యాదవ్, రియాజుద్దీన్, ప్రవీణ్ కుమార్, ఎల్.రమేష్, అనుపటి రామస్వామి, కోదండపాణి మాట్లాడారు. 2020 ఏడాదిలో నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన సర్కిలర్ వల్ల రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర ఇబ్బందుల పాలు కావాల్సి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ లేఅవుట్ ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయడంలో తలెత్తుతున్న సమస్యల వల్ల సామాన్య మధ్యతరగతి ప్రజలు ప్లాట్లు కొనేందుకు ముందుకు రావడం లేదని భయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్లు తగ్గిపోవడంతో ఏజెంట్లు, రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆర్థికపరమైన సమస్యలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధితోపాటు ప్రభుత్వానికి అధిక ఆదాయాన్ని సమకూర్చే రియల్ ఎస్టేట్ రంగ అడ్డంకులు తొలగించి, ప్రోత్సహించాలని కోరారు. జిపి లేఅవుట్, డి టి సి పి లేఔట్, మూడా లేఔట్ పర్మిషన్ లో అధిక ఫీజులను తగ్గిస్తే సామాన్యుడు తక్కువ ధరకే ప్లాట్లు కొనుక్కునే అవకాశం ఉంటుందన్నారు. ఎల్ఆర్ఎస్ చెల్లించిన ప్లాట్లకు పొజిషన్ టైటిల్ డిక్లరేషన్ తో జియో టాకింగ్ తో రిజిస్ట్రేషన్ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రియల్ ఎస్టేట్ రంగ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా అర్థం చేసుకొని, న్యాయం చేయాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు గా పాల్గొన్న ఏపీ మిథున్ రెడ్డిని, టూ టౌన్ సిఐ ఎజాజ్ అహ్మద్, కోదండపానిని , పూలమాలలు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ జేఏసీ ప్రతినిధులు బాబు నాయక్, కృష్ణయ్య,రవి కిరణ్, హరిబాబు, శివారెడ్డి, దిలీప్ కుమార్, బిల్డర్లు,ఏజెంట్లు పాల్గొన్నారు.

# మంద కృష్ణకు పద్మశ్రీపై మాదిగ నేతల హర్షం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడం పట్ల జడ్చర్లకు చెందిన పలువురు మాదిగ నేతలు హర్షం వ్యక్తం చేశారు. జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామంలో ఎమ్ ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించి స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దగ్గుల బాలరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చల్ల వినోద్ కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాలో 1994 లో ఎమ్మార్పీఎస్ ఉద్యమం పురుడు పోసుకుందన్నారు. ఈ ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాదిగ జాతి అస్తిత్వం,ఆత్మగౌరవం విద్యా, ఉద్యోగ రంగాల్లో మాదిగ జాతికి జరుగుతున్న అన్యాయంపై ఈ 30 ఏళ్ల పాటు ఎక్కడా రాజీ పడకుండా, తలవంచకుండా, పాలకవర్గాలు ఉద్యమాన్ని అణచాలని ఎన్నో కుట్రలు చేసినప్పటికీ చెక్కుచెదరకుండా ఇంతటి సుదీర్ఘకాలం ఉద్యమం నడిపి మాదిగ జాతిని విజయతీరాలకు చేర్చిన ఏకైక నాయకుడు ఈ భారతదేశ చరిత్రలో మంద కృష్ణ మాదిగ మాత్రమే అని కొనియాడారు. ఈ సమాజంలో అణగారిన అన్ని వర్గాల ప్రజల కోసం మానవత్వ ఉద్యమాలు నడిపిన చరిత్ర మంద కృష్ణ మాదిగ దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు మాదిగ, నాగరాజు మాదిగ , వెంకట్ మాదిగ , రామస్వామి మాదిగ, యాదయ్య మాదిగ, దేపల్లి నాగరాజు, నాగోజీ , నక్కరాఘవేందర్, జలంధర్ గౌడ్, శ్రీశైలం , కొంగల్లి రాజు, మహేష్, రమేష్, తప్పేట బాలయ్య, శ్రీశైలం, కొంగలి యాదగిరి, జనార్ధన్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ రామ్మోహన్ రెడ్డి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ .** మండలంలోని చిన్నయపల్లి గ్రామంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరి పత్రాలన పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించి, చిప్ప చేతికిచ్చిన... ఆర్థిక వ్యవస్థ చక్క దిద్దుకుంటూ ప్రజలకిచ్చిన గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రైతు భరోసా. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను ఈరోజు ప్రారంభించుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు, గత పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి చిన్నాయపల్లి గ్రామంలో ఒక్క ఇల్లు, ఒక రేషన్ కార్డు ఇవ్వలేదు కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేస్తున్నామని.. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో చేయలేనిది ఒక సంవత్సర కాలంలోనే చేసి చూపించనా మన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేఎం నారాయణ. విష్ణువర్ధన్ రెడ్డి. మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా. జనరల్ సెక్రటరీ రాఘవేందర్ రెడ్డి . నారాయణ. సాయి తేజ రెడ్డి . వేణు గౌడ్. జునేద్. అనంత గుప్తా. పత్తి గోపాల్. విష్ణువర్ధన్ రెడ్డి. లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ప్రొసీడింగులు పంపిణీ చేసిన ఎంపీడీవో, మండల పరిషత్ అధికారి శ్రీనివాసులు



**నర్వ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సూచన మేరకు ఆదివారం రోజు నర్వ మండలంలోని బెక్కర్ పల్లి గ్రామాన్ని ఎంపిక చేసి, నర్వ మండల ఎంపీడీవో శ్రీనివాసులు అధ్యక్షతన, మండల వ్యవసాయ అధికారి,రెవెన్యూ అధికారులు, పంచాయతీ రాజ్ అదికారుల,చేతుల మీదుగా మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో, అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, రేషన్ కార్డుల ప్రొసిడింగ్స్ పంపిణీ చేయడం జరిగింది. నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్యసాగర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు సంక్షేమ పథకాలు త్వరలో అందిస్తామని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, శరణప్ప వివేకవర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి, రాము నర్సింలు ఆంజనేయులు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న తాహ శీ ల్దార్ రాజ గణేష్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరా బోయి కోయిలకొండ మండల తాహశీల్దార్ రాజ గణేష్‌కు ప్రశంస పత్రం అవార్డు అందించారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ మాట్లాడుతూ, కోయిలకొండ మండలంలో తాహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నందుకు అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు తాహశీల్దార్ ధన్యవాదాలు తెలిపారు.

## ఆకుల సిద్ధప్పకు ఉత్తమ కానిస్టేబుల్ అవార్డు



**నవాబుపేట్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని చౌడూరు గ్రామానికి చెందిన ఆకుల సిద్ధప్ప షాద్ నగర్ ఆర్టీసీలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు, 76వ,గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన విధి నిర్వహణలో తాను కనబరిచిన ప్రతిభకు గుర్తింపుగా ఉత్తమ కానిస్టేబుల్ అవార్డును టీజీ ఆర్టీసీ రీజనల్ మేనేజర్(ఆర్ఎం)సంతోష్ కుమార్ ఆకుల సిద్ధప్పకు అవార్డు ప్రధానవసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం,డిఎం ,ఆర్టీసీఅధికారులు,విజిలెన్స్ డిపార్ట్మెంట్ సిఐ,ఎస్సై కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** ఆదివారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోగల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు ఎదుట్ల శీను చేతుల మీదుగా దాసరి పెంటయ్య భార్య బాలమ్మకి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగాలబ్ధిదారులు మాట్లాడుతూ వనపర్తి గౌరవ ఎమ్మెల్యే మేఘా రెడ్డి నియోజకవర్గ ప్రజలను తన సొంత కుటుంబ సభ్యులలాగా భావించి ప్రతి ఒక్కరి కష్టంలో పాలుపంచుకుంటూ వారికి సహకరిస్తూ పేదింటి పెద్దకొడుకు లాగా పనిచేస్తున్నాడని వారు మాట్లాడడం జరిగింది. అలాగే ఇందుకు సహకరించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, కాంగ్రెస్ నాయకులు ఎదుట్ల శీను, మహేష్ గౌడ్, బోయ రాఘవేంద్ర, పసుల వెంకటేష్, పసుల రాజవర్ధన్, మరియు గ్రామస్తులు శీను, లక్ష్మణ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## డాన్స్ మాస్టర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.




**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీ రంగాపూర్ మండల పరిధిలోని శేరుపల్లె గ్రామంలో ఆదివారం ప్రభుత్వ పాఠశాల నందు చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు చక్కని ప్రతిభకనబరుస్తూ చాలా రోజులనుండి డాన్స్ నేర్పిస్తున్న డాన్స్ మాస్టర్ కురుమయ్యని శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న, కాంగ్రెస్ నాయకులు నాగరాజు సాగర్, కాశన్న సాగర్, మేకల వెంకటయ్య, పసుల వెంకటేష్, బోయ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం పట్ల హర్షం

**పాలమూరు మేజర్ న్యూస్:** మాదిగ దండోరా, ఎమ్మార్పి ఎస్ వ్యవస్థాపకులు, ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటం చేసి విజయం సాధించిన ఉద్యమాల వీరుడు, అణగారిన వర్గాల స్ఫూర్తి ప్రదాత మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల మాదిగ ఉద్యోగ, విద్యార్థి, ప్రజాసం సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ జెండాలు చేతబట్టి ర్యాలీగా జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద కు చేరుకొని సంతోషం వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమాలను, పోరాటపటిమను, మాదిగల చైతన్యానికి చేసిన కృషిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో పాటు వివిధ కుల ప్రజా సంఘాల నాయకులు వెంకటస్వామి, పి బాలయ్య గోనెల శ్రీనివాసులు, కావలి కృష్ణయ్య బోయపల్లి నరసింహులు, రామచంద్రయ్య, కొమ్ముగిరి కొండయ్య, సాకలి పెంటయ్య నరసింహులు, విద్యార్థి సంఘ నాయకులు కమలాకర్ పాల్గొన్నారు

# సేవలకు ప్రతికంగా ప్రజల మన్నానాలు అందుకున్న డాక్టర్ మహేష్

## - నిత్యం ప్రజల సేవలో ఉన్న డాక్టర్ మహేష్ - ప్రజా సేవే ఆయన విధులు

## - అలంపూర్ ప్రజలకు ఆయన సేవే లక్ష్యం




**అలంపూర్ మేజర్ న్యూస్:** ప్రజలకు ఆయన చేసే సేవలు అమోఘం గత కొన్ని సంవత్సరాలుగా ఆయన చేస్తున్న సేవలను అలంపూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రజలు తమకు నిత్యం వైద్య సేవలో అందిస్తూ అందుబాటులో ఉంటున్న వైద్యుడు ఆయనే అని ఆయా గ్రామాల ప్రజలు ఆయనను నిత్యం కొనియాడుతూ దేవునితో సమానంగా పూజిస్తూ ఏ ఆపద వచ్చిన మేము వివిధ అవసరాల కొరకు ఆలంపూర్ ప్రభుత్వాసుపత్రికి వెళుతూ ఆయన సేవలను మేము అందుకోవడం జరుగుతుందని ఆయన నిత్యం తన వైద్య సేవలను ప్రజలకు ఆయన చేస్తున్న చికిత్స అంత ఇంత కాదని చాలా ఆమోగం ఉన్నదని ప్రజల సేవలో ఉంటున్న ఇలాంటి వైద్యుడు అలంపూర్ పట్టణ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో విధులు నిర్వహించడం చాలా సంతోషకరమని ప్రజలు చర్చించుకోవడం జరుగుతుందని ఆయన జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ మరియు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతులమీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషకరమని ఆలంపూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు చాలా సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే ఆలంపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న వైద్యుడు డాక్టర్ మహేష్ గత కొన్ని సంవత్సరాలుగా ఆలంపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రజలకు సేవలు అందిస్తూ ఏ ఆపద వచ్చిన ఎవరికి అత్యంత ప్రమాదకరమైన చికిత్స ఉన్న నేను ఉన్నాను అంటూ అందరికీ వైద్యం అందిస్తూ తన వృత్తినే దేయంగా ఎంచుకొని ముందుకు కొనసాగిస్తున్న డాక్టర్ మహేష్ గురించి ఆయా గ్రామాలలో ఉన్న ప్రజల విషయాల తో చర్చిద్దాం... **ప్రజలకు వైద్యమే తన ధ్యేయం:** ఆలంపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ .మహేష్ గత కొన్ని సంవత్సరాలుగా అలంపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్నాడు పగలు రాత్రి అనే దెయ్యముతో ఏ ఒక్కరికి ఆపద వచ్చిన తను ముందు ఉండి వారి యొక్క రోగాన్ని నయం చేస్తానని సంకల్పంతో ముందుకు వచ్చి ప్రజల యొక్క రోగాలను తన యొక్క దృఢ సంకల్పంతో చాకచక్యంతో అట్టి రోగాలను ప్రజల యొక్క అవసరాలను తీర్చే వ్యక్తిగా ముందుకు వెళుతున్న డాక్టర్ మహేష్ ప్రజల మెప్పు పొంది తన వైద్యవృత్తిని ముందుకు వెళుతూ హాస్పిటల్ కి వచ్చే ప్రతి ఒక్క రోగికి తన సేవలను అందించి అలంపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డాక్టర్ మహేష్ అనే డాక్టరు ప్రజల యొక్క అవసరాలను పూర్తిస్థాయిలో అందరి హృదయంలో పొందిన వ్యక్తిగా అభివర్ణించాడని చెప్పవచ్చు. 26వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రోజు జోగులాంబ గద్వాల జిల్లాలోని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి .ఎం .సంతోష్ మరియు ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా ఎస్పీ శ్రీనివాస్ చేతులమీదుగా ప్రత్యేక ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఇలాంటి డాక్టర్లు ఆయా మండల కేంద్రాలలో ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ ప్రజల సేవలను అందుకుంటు ప్రజలకు కావలసిన వైద్య సదుపాయాలను అందించడంలో ఎంతో ప్రశంసనీయమని ఆయా గ్రామాల ప్రజలు డాక్టర్ మహేష్ను కొనియాడారు .అలాగే జిల్లా కలెక్టర్ బి. ఎం .సంతోష్ మరియు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు

# పేద కుటుంబాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : చిన్నారెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల అమలు ఆదివారం ప్రజల సమక్షంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి జిల్లెల్ల చిన్నారెడ్డి మరియు జిల్లా అడిషనల్ లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ , లబ్ధిదారులకు వారికి సంబంధిత పత్రాలను అందజేయడం జరిగింది.ఆ గ్రామంలో 146 ఇంద్రమ్మ ఇల్లు 27 ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా 71 రేషన్ కార్డులు 516 రైతు భరోసా కి లబ్ధి లబ్ధి చేకూరడం జరుగుతుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఎన్నికల కోసం కాదని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అని తెలుపుతూ ఇచ్చిన హామీని ప్రతి ఒక్కటి అమలు చేయడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నామని చేస్తున్న ప్రజల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, పెబ్బేర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాముల యాదవ్ , మాజీ పెబ్బేర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, పాతపల్లి చంద్రశేఖర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు ఆనంద్ నాయుడు రాజు నాయక్ దాసరాజుల భాస్కర్ పి అనిల్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ నాయకులు భీమన్న రాజేందర్ గోపాల్ గొల్ల ఈశ్వరమ్మ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, లక్ష్మమన్న, కురుమన్న, వివిధ స్థాయిల అధికారులు గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** ఆదివారం శ్రీరంగాపురం మండల పరిధిలోని శేరిపల్లి గ్రామ పాఠశాలలో విద్యార్థులకు 26 జనవరి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.పోటీలకు బహుమతులు మాజీ సర్పంచ్ మేకల వెంకటయ్య తన సొంత ఖర్చుల తో అంద జేయడం జరిగింది. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు మా విద్యార్థులకు గాన నృత్య ప్రదర్శన లు ఆకాశం మిన్నంటాయి. అలాగే ఈ సందర్భంగా చీర్ల కాషన్న సాగర్ ఇటీవల పిల్లలకు ప్లేట్లు మరియు వంట పాత్రలు అందించి మళ్ళీ ఈరోజు నా వంతు సహాయం అంటూ పెన్నులు మరియు లాంగ్ నోట్ బుక్స్ విద్యార్థులకు అందించి ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి పాల్గొని అందరికీ గణతంత్ర శుభాకాంక్షలు తెలిపి,విజేతలకు బహుమతులు అందజేసిన కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగల్విండో మాజీ డైరెక్టర్ రాములు, యువజన నాయకులు బంగారు పెంటయ్య,108 కురుమూర్తి, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు మరియు అందరూ పాల్గొనడం జరిగింది.

## కన్నుల పండుగగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ కేంద్రంలోని కేంద్రంలో హైస్కూల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు కనుల పండుగగా జరిగాయి. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి విద్యార్థులు చక్కగా ఆంగ్లంలో ఉపన్యసించారు. దేశభక్తి పాటలు ఆలపించారు, దేశ భక్తి గేయాలకు అద్భుతమైన నృత్యాలు చేశారు. విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషాదరణలో ప్రజలను మెప్పించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన పలు ఆటల, పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు జి.మోహన్ రాజు , వసంతపురం రాజు , కె. దామోదర్ బాబు, శ్రీమతి సమీన్ బేగం, బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాసులు , ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి తస్లీమ్ బేగం, ఎస్సీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.చంద్ర శేఖర్, పాఠశాల పూర్వ విద్యార్థి అశన్న , అంగన్వాడీ టీచర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## విద్యార్థులకు బహుమతులు అందజేత




**ఆలంపూర్ మేజర్ న్యూస్** :గణతంత్ర దినోత్సవ సందర్భంగా అల్లంపూర్ న్యూ ప్లాంట్స్ హై స్కూల్ నందు డి .ఎస్. ఆర్ .స్వచ్ఛంద సంస్థ వాళ్లు పిల్లలకు కాంపిటీషన్ ఎగ్జామ్స్ నిర్వహించి వారికి గిఫ్టులు పంపిణీ చేయడం జరిగింది అలాగే ఆ స్కూల్ కి ప్రింటర్ మరియు కంప్యూటర్ ఇస్తామని కూడా సంస్థలు చెప్పడం జరిగింది ఆ సంస్థ ఉద్యోగి సంతోష్ కుమార్ రెడ్డి వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి కౌన్సిలర్ ఇంతియాజ్ స్కూలు హెడ్మాస్టర్ అశోక్ బాబు సార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై .విద్యాసాగర్ గౌడ్ తెలిపా రు. మండలంలో ఉన్న అయ్యవారిపల్లి గ్రామపంచాయతీ లోని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాహ శీ ల్దార్ రాజా గణేష్ ,ఎంపీడీవో కాలప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి, కొండారెడ్డి, రాజశేఖర్ గౌడ్, జగన్ గౌడ్, యాదవ్ కుమార్, రవి నాయక్,పి శేఖర్, విటల్ నాయక్, రామస్వామి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్కూలుకు సేవ చేయడం నాకు లభించిన అపూర్వ ఆకాశం. మాజీ కౌన్సిలర్, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** తెలుగు వాడ స్కూల్లో గణతంత్ర వేడుకలు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిపి ఘనంగా జరుపుకున్న ఐక్యవేదిక సభ్యులు. ఈరోజు ఉదయం మున్సిపాలిటీలో జెండా వందనం తర్వాత తెలుగు వాడ హైస్కూల్లో డెబ్బై ఆరవ గణతంత్ర దినోత్సవాలలో పాల్గొని ఘనంగా జెండా ఉత్సవాలు స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిపి జరిపిన ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగోల్ల శంకర్, బీసీ సంఘం నాయకులు గౌని కాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, పెండెం నాగన్న, శరత్ చంద్ర, వెంకటేష్ తదితరులు విద్యార్థులకు వారి నైపుణ్యాలలో తెచ్చుకున్న బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కు ఘనంగా సన్మానం చేశారు. ప్రధానఉపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరచింత విద్యారంగంలో అభివృద్ధి చెందాలి

### - ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ పాఠ్యంశా పుస్తకాల పంపిణీ.

### - అమరచింతకు సౌకర్యాలు ఉన్న అభివృద్ధి చెందలేదు : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**అమరచింత, మేజర్ న్యూస్:** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని డి ఎం ఆర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సొంత ఖర్చులతో తయారుచేసిన డిజిటల్ డిజిటల్ పాఠ్యాంశ పుస్తకాలను ఎస్ఎస్సి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదువుల పట్ల అవగాహన కల్పిస్తూ గణితము, సోషల్, కెమిస్ట్రీ, బయాలజికల్ సంబంధించిన డిజిటల్ పుస్తకాలను మండల పరిధిలోని పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఎస్ఎస్సి వార్షిక పరీక్షలు ఇంకా 42 రోజుల గడువు మాత్రమే ఉందని విద్యార్థులందరూ శ్రద్ధ వహించి ఇష్టంతో చదవాలని విద్యార్థులకు సూచించారు. తాను విద్యార్థులకు పంపిణీ చేసిన డిజిటల్ బుక్కుల ద్వారా క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని స్మార్ట్ ఫోన్ల ద్వారా విషయ గ్రంధిని చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇప్పటినుంచి విద్యార్థులందరూ చదువుల పట్ల శ్రద్ధ వహించి చదువుకున్నట్లయితే జీవితాంతం సుఖపడుతారని సూచించారు. విద్యార్థులు అశ్రద్ధ వహిస్తే జీవితాంతం బాధపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థులకు వాకిటి శ్రీహరి అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్నతమైన ఉత్తీర్ణత సాధించి 20 ఏళ్లు కష్టపడితే 45 ఏళ్ల పాటు బంగారు భవిష్యత్తు ను అనుభవిస్తారని విద్యార్థులకు తెలియజేశారు. అమరచింత మండలం పూర్తిగా విద్యారంగంలో గాని, ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిపోయిందని వాకిటి శ్రీహరి విచారం వ్యక్తం చేశారు. అమరచింతకు దూరాల ప్రాజెక్టు చెంతలో ఉన్న ఇక్కడి ప్రాంతవాసులు ఏమాత్రం అభివృద్ధి చెందలేదని ఆయన ఆందోళన చెందారు. బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, వ్యవసాయ కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వారి అభివృద్ధి కోసం ఈ ప్రాంతంలో వసతులను కల్పించేందుకు ప్రభుత్వంతో మాట్లాడుతానని శ్రీహరి హామీ ఇచ్చారు. వనపర్తి, గద్వాల్, నాగర్ కర్నూల్, కొల్లాపూర్ నియోజక వర్గాల దీటుగా అమరచింతను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అమరచింత లోని డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రిని పి హెచ్ సి గా నియమిస్తూ ఆదేశాలు వచ్చిందని సభలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, అచ్యుత్ రామ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, ఎస్సై సురేష్ లు మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధతో చదివి ఎస్ఎస్సి పరీక్షల్లో టెన్ బై టెన్ ఉత్తీర్ణతను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, ఎంఈఓ భాస్కర్ సింగ్, ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి, కరుణాకర్, కళావతమ్మ, నాగల్ కడుమూరు, మస్తీపూర్, ఈర్లదిన్నె, కేజీబీవీ, అమరచింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ లక్ష్యాలు నెరవేర్చాలి -సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి బాలకిషన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** కుల,మత, ధన ప్రభావాలకు తావు లేకుండా, అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండా రాజ్యాంగ లక్ష్యాలను నెరవేర్చాల్సిన అవసరం పాలకులపై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి బీ.బాలకిషన్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం ముందు సిపిఐ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. సంపూర్ణ స్వాతంత్రం కోసం కమ్యూనిస్టు పార్టీ అగ్ర భాగాన నిలిచి పోరాటం చేసిందన్నారు. రాజ్యాంగం ఎంత గొప్పదైనప్పటికీ ఉత్తమమైన పాలకులు లేకపోతే రాజ్యాంగ లక్ష్యాలు, ఆశయాలు నెరవేర్చలేమని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. నేటి పాలకులు పార్లమెంటులో ప్రజా సమస్యలు చర్చించకుండా పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలు మార్చుకుంటూ పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రతను దెబ్బతీసే కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలు ప్రతిఘటించాలని కోరారు. రాష్ట్రాల హక్కులను దెబ్బ తీసే జమిలి ఎన్నికల పద్ధతిని విరమించుకోవాలని, అంటరానితనం ,ఆకలి చావులు, అన్యాయం ,అక్రమాల కు.. అడ్డుకట్ట వేసి రాజ్యాంగ స్ఫూర్తి కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి రాము, కౌన్సిల్ సభ్యులు చాంద్ బాషా, కోట కదిరి నరసింహా, సత్యనారాయణ రెడ్డి , మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, రాజశేఖర్, నాయకులు ఎస్కే దావీద్, ఆనంద్, శ్రావణ్, శివన్న, గూడుబాషా, ఇందిరమ్మ, పద్మ,అనసూయ, విగ్నేష్ పాల్గొన్నారు.

## మోడీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం



**మక్తల్ మేజర్ న్యూస్** నూతన జాతీయ మార్కెట్ వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా యస్ కె యం దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఏఐయుకేఎస్ టి యు సి ఐ, ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు అధ్యక్షత వహించగా ఏఐయుకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి , ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఎం సలీం , సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యస్ కిరణ్, టి యు సి ఐ ఉపాధ్యక్షులు భుట్టో, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి భాస్కర్ లు మాట్లాడుతూ 2014-2018 రెండు విడతలుగా కేంద్రంలో అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతులకు స్వామినాథన్ సిఫారసులను అమలు చేసి దేశ రైతాంగాన్ని బలోపేతం చేయుటకై రైతులు వ్యవసాయ పంటల పెట్టిన పెట్టుబడి పై అదనంగా 50% కలిపి ధర నిర్ణయించి 2022 నాటికి దేశ రైతన్న అనాటి ఆదాయాన్ని రెండింతలు చేస్తామని ప్రకటించారు అని అనతి కాలంలోనే రైతు వ్యతిరేక కార్పొరేట్ వ్యవసాయ చట్టాలు తీసుకురావడం జరిగిందని. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అన్నారు. ఈ చట్టాల వల్ల కంపెనీ యజమానులకు భారతదేశ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చేటటువంటి స్థితి వస్తుందన్నారు. కార్మికులకు వేతన సంఘం సిఫార్సు చేసిన 26 వేల వేతనాన్ని అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గోపాల్,వెంకటేష్, మల్లేష్, అజయ్, రాకేష్ గణేష్ నర్సమ్మ లొట్టి గోవిందు ఎల్లప్ప, కొల్లంపల్లి మల్లేష్ బాలకృష్ణ గౌడ్, ,బొచ్చు అంజప్ప ,తిప్పయ్య, నాగేష్ , చిన్న బాలు ,బాబు సంజీవ తిమ్మప్ప నరసింహ తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్న్యూస్ :** అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం అడ్డాకుల మండల పరిధిలోని రామచంద్రపురంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న పథకాలు 74 రేషన్ కార్డులు, 46 ఇందిరమ్మ ఇండ్లు, 5 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 235 మందికి రైతు భరోసా పథకాలు పొందనున్న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ పథకాలను అమలు చేయకుండా రాష్ట్రాన్ని 7 లక్షల కోట్లతో అప్పుల పాలు చేసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కష్టపడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారని అన్నారు. ఒక చిన్న గ్రామానికి 155 మందికి 85 లక్షల 62000 రుణమాఫీ చేసామని, 60 మందికి 200 యూనిట్లు ఉచిత కరెంటు, 53 మందికి రూ. 500 కే సిలిండర్ అందిస్తున్నామని అన్నారు. రామచంద్రపూర్ కు చెందిన 235 మంది రైతులకు ఎకరాకు 6000 చొప్పున వారి ఖాతాలో జమ అవుతాయని అన్నారు. త్వరలోనే మండలం మొత్తంలో అన్ని పథకాలను అమలుపరుస్తామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో పురపాలక సంఘం కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, మండల తహసీల్దార్ కార్యాలయంలో, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, వివిధ పార్టీల నాయకులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను మండల పరిధిలోని రఘుపతిపేట గ్రామంలో ఎమ్మెల్యే ప్రారంభించారు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్, ఆర్డీవో శ్రీను నాయక్, ఎంపీడీవో వెంకట్ రాములు, ఎంపీ ఓ సునీత, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

## గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** మండలంలో ఆదివారం 76గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో, ఎంపీడీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాదేపల్లి వ్యవసాయ మార్కెట్లో దడవాయులకు కార్మికులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి, ఎంఈఓ మంజులాదేవి, తహసిల్దార్ బ్రహ్మం గౌడ్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- పైరవీలకు ఏలాంటి ఆస్కారం లేదు,
- గ్రామపంచాయతీ కార్యాలయంలో సంక్షేమ పథకాల అమలును మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పదేళ్ల తర్వాత గ్రామ సభలలోనే నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నేరుగా అందిస్తుంది కాబట్టే గ్రామాల్లో పండుగ వాతావరణం తో పాటు ప్రజలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం కోడేరు మండల పరిధిలోని పసుపుల గ్రామంలో నాలుగు నూతన సంక్షేమ పథకాలను ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిరు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కలిసి హాజరయ్యారు. అంతకుముందు మంత్రి గ్రామంలో పర్యటించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను స్వయంగా మంత్రి ఇల్లు ఇల్లు తిరుగుతూ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ పరిశీలించారు. ఎంపిక కాని లబ్ధిదారులకు మంత్రి స్వయంగా వారి పేరును రాసుకొని, గ్రామంలో నేడు నిర్వహించిన గ్రామ సభలో అర్హత పత్రాలను అందజేస్తామని లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలను అందజేశారు. పసుపుల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయుచున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని ఈ సందర్భంగా వినిపించారు. అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను, జిల్లా కలెక్టర్, మంత్రి జూపల్లి కృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను సంవత్సర కాలంలోనే అమలు చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానికి దక్కుతుందని, నిరుపేదలు లేని సమాజాన్ని నిర్మించాలన్న దృఢ సంకల్పంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తున్నట్లు వివరించారు. జిల్లాలోని 20 రెవెన్యూ మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలు గణతంత్ర దినోత్సవం రోజు ప్రారంభించడం శుభసూచకమని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు నిరంతరం అందజేస్తామని, అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వ్యక్తులు సంబంధిత శాఖల అధికారులకు దరఖాస్తులు సమర్పించాలని, అర్హత గల చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలను అందజేస్తామని కలెక్టర్ వివరించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా నూతన రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా లకు సంబంధించిన మంజూరు పత్రాలను వ్యక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, కోడేరు తాహసిల్దార్, కోడేరు ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తుంది : ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండలంలోని తిరుమలపూర్ గ్రామంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి, మధుసూదన్ రెడ్డి పంపిణీచేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించి, చిప్ప చేతికిచ్చిన... ఆర్థిక వ్యవస్థ చక్క దిద్దుకుంటూ ప్రజలకిచ్చిన గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రైతు భరోసా. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను ఈరోజు ప్రారంభించుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు, గత పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి తిరుమలపూర్ గ్రామంలో ఒక్క ఇల్లు, ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేస్తున్నామని.. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో చేయలేనిది ఒక సంవత్సర కాలంలోనే చేసి చూపించ మన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి శ్రీ కురుమూర్తి దేవస్థానం కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి తహసిల్దార్ సి కృష్ణయ్య మాజీ సర్పంచులు పంతులు సత్యన్న రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు విజయసారథి రెడ్డి వట్టెం శివకుమార్ ధనంజయ్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్, రాజాపూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757


# పార్టీలకతీతంగా పథకాలు అమలు

## - ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల పంపిణీ - ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా పథకాలు అమలు చేస్తుందని గ్రామ గ్రామాన ఇందిరమ్మ పథకాల పండుగ అని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ ఆదర్శ సురభి లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు గ్యారెంటీ లైన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వన్నట్లు తెలిపారు గతంలో టిఆర్ఎస్ పాలనలో పట్టుమంటే పది ఇల్లు కూడా నిర్మించిన దాఖలు లేవని విమర్శించారు అప్పాయిపల్లి గ్రామానికి చెందిన 148 ఇందిరమ్మ ఇల్లు చెన్నూరు గ్రామంలో 23 మంది ఇందిరమ్మ ఇల్లు చీకపల్లి గ్రామంలో 41 మంది తలుపునూరు గ్రామంలో 128 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను పంపిణీ చేశారు గ్రామాల్లో అర్హులు గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు అవుతాయని సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని భూమిలేని నిరుపేదలైన రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరున అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు అర్హులైన వారు ఇందిరమ్మ పథకాలు అందలేదని నిరాశ చెందరాదని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఏఓ గోవింద నాయక్ వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తాసిల్దార్ తిలక్ రెడ్డి ఉమ్మడి మండలాల కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు